


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 263 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 28 మే 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :263 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 28 MAY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## చంద్రబాబును ఎదుర్కోవాలి.. ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరాలి
## స్థానిక ఎన్నికలపై జగన్ ఫోకస్

- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు జగన్ పిలుపు
- ఏకగ్రీవ ఎన్నిక జరిగితే నియోజకవర్గ ఇంఛార్జి వైఫల్యంగా పరిగణిస్తానని హెచ్చరిక
- ప్రభుత్వ వైఫల్యాలపై 'వెన్నుపోటు రెండేళ్లు' బుక్‌లెట్‌ను ఇంటింటా పంచాలని ఆదేశం
- ఎస్సీలు బలంగా ఉన్నచోట వారినే అభ్యర్థులుగా నిలపాలని సూచన
- ప్రతిచోటా పోటీ చేసి వైసీపీ జెండా ఎగరేయాలని నేతలకు దిశానిర్దేశం

- మిగతా 2లో



## ఆఫ్‌లైన్ అయినా, హైబ్రిడ్ మోడల్ అయినా టీమ్ 11 కి బ్యాటింగ్ తప్పదు
### మహానాడులో నారా లోకేశ్

- హైబ్రిడ్ మోడల్ లో మహానాడు అనగానే టీమ్ 11 సంబరాలు చేసుకున్నారంట అంటూ ఎద్దేవా
- దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది ఎన్టీఆర్ అని కితాబు
- రాజకీయాల్లో ఎన్టీఆర్ ట్రెండ్ సెట్ చేశారని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:మహానాడు ప్రారంభం సందర్భంగా టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ ప్రత్యర్థి పార్టీపై విమర్శనాస్త్రాలు సంధించారు. హైబ్రిడ్ విధానంలో మహానాడు జరుగుతున్నప్పటికీ టీమ్ -11 కి బ్యాటింగ్ తప్పదని వార్నింగ్ ఇచ్చారు. "ఆఫ్‌లైన్ అయినా, ఆన్‌లైన్ అయినా, హైబ్రిడ్ అయినా మహానాడు మాస్ జాతర సూపర్ హిట్. పసుపు పండుగ మహానాడు. ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసి నేను తెలుగు వాడిని, నాది తెలుగుదేశం పార్టీ అని చెప్పుకునే వేదిక మహానాడు. నేషన్ ఫస్ట్ అనేది తెలుగుదేశం పార్టీ విధానం. మన దేశం - మన బాధ్యత. ప్రధాని మోదీ సూచించిన మార్గాన్ని మనం ఫాలో అవుతున్నాం. నెల్లూరులో భారీగా మహానాడు నిర్వహించాలనుకున్నాం.

- మిగతా 2లో




## ఆడబిడ్డల వల్లే విజయం.. ఇది మహిళా మహానాడు

- ఇటీవలి విజయాన్ని దృష్టిలో ఉంచుకుని మహానాడును మహిళలకు అంకితం చేస్తున్నామన్న చంద్రబాబు
- 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నామని వెల్లడి
- ఏఐ, ఏరోస్పేస్ వంటి రంగాలతో ఏపీని గ్లోబల్ టెక్ హబ్‌గా మారుస్తామని హామీ
- మెగా డీఎస్సీ, పోలీస్ నియామకాలతో యువతకు ఉద్యోగ భరోసా కల్పించామన్న సీఎం
- వచ్చే ఎన్నికల కోసం కాదు, భావితరాల కోసమే తమ ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టీకరణ

- మిగతా 2లో




## ఎబోలా ముప్పు: భారత్‌లో లేదు.. కానీ నిఘా తీవ్రం!

- బెంగళూరు అనుమానిత వ్యక్తికి నెగెటివ్
- విమానాశ్రయాల వద్ద ముమ్మరంగా స్క్రీనింగ్
- ఆఫ్రికాలో వేగంగా పెరుగుతున్న బుండిబుగ్యో కేసులు
- కాంగోలో వందలాది అనుమానిత మరణాలు
- నిఘా పెంచినట్లు తెలిపిన కేంద్ర ఆరోగ్యశాఖ

పెన్ పవర్ డెస్క్:ఆఫ్రికా దేశాల్లో వేగంగా విస్తరి స్తున్న ఎబోలా వైరస్ మహమ్మా రిపై కేంద్ర ప్రభుత్వం అప్రమ త్తమైంది. దేశంలో అధికారికంగా

- మిగతా 2లో



## డేటా సెంటర్ల హబ్‌గా భారత్.. ఆసియా-పసిఫిక్‌లో రెండో స్థానం.. హైదరాబాద్ అరుదైన ఘనత

- ఆసియా-పసిఫిక్‌లో రెండో అతిపెద్ద డేటా సెంటర్ మార్కెట్‌గా భారత్
- ప్రస్తుతం 1.6 గిగావాట్ల సామర్థ్యం.. నిర్మాణంలో మరో 3.1 గిగావాట్లు
- ముంబైతో పాటు హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ వంటి నగరాలు వృద్ధిలో కీలకం
- ఆసియా-పసిఫిక్‌లో హైదరాబాద్‌ను టాప్ సెకండరీ మార్కెట్‌గా గుర్తించిన నివేదిక

- మిగతా 2లో



## ప్రధాని మోదీతో 20 నిమిషాలు సీఎం విజయ్ భేటీ.. పలు విజ్ఞప్తులు



- నెదర్లాండ్స్ నుంచి రాగి ఫలకాలను తీసుకువచ్చినందుకు మోదీకి విజయ్ థ్యాంక్స్
- కర్ణాటకకు మేకెదాటు ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వకూడదని విజ్ఞప్తి
- ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ప్లే చేయడానికి అనుమతించాలన్న సీఎం

- మిగతా 2లో



## ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలకు ప్రధాని మోదీ కీలక సూచనలు

- నిత్యం తగినంత నీరు తాగాలన్న ప్రధాని నరేంద్రమోదీ
- వీలైనంత వరకు మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లవద్దని సూచన
- వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయవద్దని సూచన

పెన్ పవర్ డెస్క్:దేశంలోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్ర తలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు కీలక సూచనలు చేశారు. తీవ్రమైన వేడి పరిస్థితుల్లో పలు జాగ్రత్తలు సూచించారు.

- మిగతా 2లో

## ఓటరు జాబితాలో పేరు లేకపోతే పౌరసత్వం పోయినట్లు కాదు

- ఈసీ పరిధి కేవలం ఎన్నికల వరకే
- తొలగించిన పేర్లను కేంద్రానికి పంపాలని ఆదేశం
- హోం శాఖ ఆధ్వర్యంలో పౌరసత్వ విచారణ
- పౌరులని తేలితే ఓటు హక్కు పునరుద్ధరణ



పెన్ పవర్ డెస్క్:ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను సమర్థించిన సుప్రీంకోర్టు పౌరసత్వంపై కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ ప్రక్రియపై దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిపిన న్యాయస్థానం ఓటరు జాబితా నుంచి వ్యక్తి పేరు తొలగించినంత మాత్రాన పౌరసత్వం రద్దయినట్లు కాదని స్పష్టం చేసింది. ఎన్నికలకే పరిమితంచీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీలతో

- మిగతా 2లో

# ఎడిటర్ వ్యూ

## ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలకు ప్రధాని మోదీ కీలక సూచనలు

- మొదటి పేజి తరువాయి

నిత్యం తగినంత నీరు తాగాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదిక ద్వారా ఆయన ప్రజలకు జాగ్రత్తలు చెప్పారు. వీలైనంత వరకు మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లవద్దని సూచించారు.అతి తీవ్రమైన వేడి నుంచి ప్రజలు తమను తాము కాపాడుకోవాలని అన్నారు. వృద్ధులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు ఇతరులకు సహాయం చేయాలని, ఇళ్లు, దుకాణాల వద్ద ఆరుబయట పక్షులు, జంతువుల కోసం నీటిని ఉంచాలని కోరారు. ఎండ కారణంగా ఎవరికైనా ఏమైనా అయితే ఏం జాగ్రత్తలు తీసుకోవాలో సూచనలు చేశారు.తల తిరగడం, వికారం, అలసట వంటి వడదెబ్బ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. చుట్టూ ఉన్నవారిలో ఎవరైనా అకస్మాత్తుగా స్పృహ కోల్పోయినట్లు అనిపించినా, నీరసించినా వెంటనే వారిని నీడ ఉన్న ప్రదేశానికి తీసుకువెళ్లాలని అన్నారు. ఇలాంటి సమయాల్లో అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడుతామని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల ప్రభావం పిల్లలు, వృద్ధులు, రైతులు, కార్మికులపై ఎక్కువగా ఉంటోందని అన్నారు.

రాబోయే రోజుల్లో ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. విదర్భ, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, రాజస్థాన్, బీహార్, ఒడిశా, తెలంగాణ, కోస్తా, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో తీవ్ర వడగాల్పులు వీస్తున్నాయి. మే 29 నుంచి ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే కురిసే అవకాశం ఉందని తెలిపింది.

## డేటా సెంటర్ల హబ్‌గా భారత్.. ఆసియా-పసిఫిక్‌లో రెండో స్థానం.. హైదరాబాద్ అరుదైన ఘనత

భారత డేటా సెంటర్ల మార్కెట్ అత్యంత వేగంగా విస్తరిస్తూ గ్లోబల్ డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో కీలక స్థానానికి చేరుకుంటోంది. ఆసియా-పసిఫిక్ (ఏపీఏసీ) ప్రాంతంలోనే రెండో అతిపెద్ద డేటా సెంటర్ మార్కెట్‌గా భారత్ నిలిచింది. ప్రస్తుతం దేశంలో 1.6 గిగావాట్ల కార్యాచరణ సామర్థ్యం ఉండగా.. మరో 3.1 గిగావాట్ల సామర్థ్యం నిర్మాణం, ప్రణాళిక దశల్లో ఉంది. ప్రముఖ ప్రాపర్టీ కన్సల్టెన్సీ సంస్థ కుష్మన్ అండ్ వేక్‌ఫీల్డ్ నేడు విడుదల చేసిన తాజా నివేదిక ఈ ఆసక్తికర విషయాలను వెల్లడించింది.దేశంలో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం పెరగడం, హైపర్‌స్కేల్ క్లౌడ్ విస్తరణ, సంస్థల నుంచి డిమాండ్ అధికమవ్వడం వంటి కారణాలతో భారత్ డిజిటల్ మౌలిక సదుపాయాలకు కీలక కేంద్రంగా మారుతోందని నివేదిక పేర్కొంది. ఈ వృద్ధికి ముంబై, హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ-ఎన్సీఆర్, పుణె, బెంగళూరు వంటి నగరాలు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి.ఈ మార్పుపై కుష్మన్ అండ్ వేక్‌ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ సరాఫ్ మాట్లాడుతూ.. "ప్రస్తుతం ప్రపంచ డేటా సెంటర్ రంగం వృద్ధిలో కొత్త దశకు చేరుకుంది. ఇక్కడ డిమాండ్‌తో పాటు విద్యుత్ లభ్యత, మౌలిక సదుపాయాల సంసిద్ధత, నిర్మాణ సామర్థ్యం అత్యంత కీలకంగా మారాయి" అని వివరించారు. ఈ మార్పులకు అనుగుణంగా భారత్ పటిష్ఠమైన స్థితిలో ఉందని, బలమైన డిమాండ్, విస్తరిస్తున్న డెవలప్‌మెంట్ పైప్‌లైన్, బహుళ నగరాల పర్యావరణ వ్యవస్థ దీనికి దోహదపడుతున్నాయని ఆయన తెలిపారు.

గ్లోబల్ డేటా సెంటర్ మార్కెట్‌లో హైదరాబాద్‌కు 9వ ర్యాంక్

భారత డేటా సెంటర్ల మార్కెట్‌కు ముంబై నగరం కేంద్రంగా నిలుస్తోంది. 2026 చివరి నాటికి ఈ నగరం 1 గిగావాట్ కార్యాచరణ సామర్థ్యాన్ని అధిగమిస్తుందని అంచనా. ఇక హైదరాబాద్, చెన్నై, ఢిల్లీ ఎన్సీఆర్, పుణె వంటి ద్వితీయ శ్రేణి మార్కెట్లు కూడా ఈ వృద్ధికి గణనీయంగా దోహదపడుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోనే టాప్ సెకండరీ మార్కెట్‌గా, ప్రపంచవ్యాప్తంగా తొమ్మిదో స్థానంలో నిలిచిందని నివేదిక ప్రత్యేకంగా ప్రస్తావించింది. ఇది డేటా సెంటర్ల ల్యాండ్‌స్కేప్‌లో హైదరాబాద్ ప్రాముఖ్యతను స్పష్టం చేస్తోంది. మరోవైపు బెంగళూరును తృతీయ శ్రేణి మార్కెట్‌గా నివేదిక వర్గీకరించింది.

భారతదేశ దీర్ఘకాలిక విస్తరణ ప్రణాళికలు కూడా ఎంతో ఆశాజనకంగా ఉన్నాయి. భవిష్యత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఆపరేటర్లు పెద్ద ఎత్తున భూములను సేకరిస్తున్నారు. ప్రస్తుతం 10.5 గిగావాట్లకు పైగా సామర్థ్యం ఇంకా భూమి దశలోనే ఉందని, ఇది రాబోయే రోజుల్లో భారీ అభివృద్ధికి సంకేతమని నివేదిక పేర్కొంది.

## చంద్రబాబును ఎదుర్కోవాలి.. ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరాలి

ఏపీలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ అధినేత జగన్ పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. ఎన్నికలకు పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేసే క్రమంలో నియోజకవర్గ ఇంఛార్జిలకు ఆయన తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. ఏ నియోజకవర్గంలోనైనా, ఏ ఒక్క స్థానంలోనైనా ఎన్నిక ఏకగ్రీవమైతే, దానిని పూర్తిగా ఆ ఇంఛార్జి వైఫల్యంగానే పరిగణిస్తానని తేల్చిచెప్పారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, సమన్వయకర్తలు, ఇంఛార్జిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జగన్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికార పార్టీ కుట్రలను ఎదుర్కొని ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. "ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని ఇబ్బందులు పెట్టినా కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరేయాలి. ఎక్కడైనా ఏకగ్రీవం జరిగిందంటే మాత్రం నేను చాలా సీరియస్‌గా తీసుకుంటా. ఇది మళ్లీ మళ్లీ చెబుతున్నా. అలా జరిగితే అది నియోజకవర్గ ఇంఛార్జి ఫెయిల్యూర్‌గానే భావిస్తా" అని జగన్ స్పష్టం చేశారు.అభ్యర్థుల ఎంపిక, వారికి ఇవ్వాల్సిన భరోసాపై కూడా జగన్ దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఎస్సీలు బలంగా ఉన్న గ్రామాల్లో వారి నుంచే అభ్యర్థులను ఎంపిక చేయాలని సూచించారు. పోటీ చేసే అభ్యర్థులకు పార్టీ, ఇంఛార్జి అండగా ఉన్నారనే ధైర్యాన్ని కల్పించాలని, అలా చేస్తేనే అసెంబ్లీ ఎన్నికల్లో వారు మనకు అండగా నిలుస్తారని వివరించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారిని గుర్తించి, ఎన్నికల బరిలోకి దింపాలని ఆదేశించారు.

చంద్రబాబు ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని జగన్ నేతలకు సూచించారు. ఇందుకోసం 'వెన్నుపోటు రెండేళ్లు' పేరుతో రూపొందించిన బుక్‌లెట్‌ను ప్రతి ఇంటికీ చేరవేయాలని ఆదేశించారు. ప్రభుత్వ లోపాలపై ఇంటింటా చర్చ జరిగేలా చేయడం ద్వారా ప్రజలే ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరగబడతారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని నేతలకు స్పష్టం చేశారు.

# బాదంపప్పు బాగోతాలు- 5

- అనుమానాల నీడ..?
- టౌన్ స్టేషన్‌లో నిఘా భయం?
- సొంత శాఖలోనే ఉద్యోగులపై బాదంపప్పు అనుమానాల నీడ..?
- తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్‌లో అసాధారణ నిశ్శబ్దం వెనుక కారణాలేమిటి..?
- సమాచార లీకులపై బాదం పప్పు కు అంతర్గత ఆందోళన పెరిగిందా..?
- మీడియా ప్రతినిధుల ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారా..? అలా
- చేస్తే లీగల్ గా ఏం జరుగుతుందో తెలుసా..?
- అధికార వ్యవస్థలో విశ్వాస సంక్షోభం నెలకొంటోందా..?
- ప్రజల్లో వినిపిస్తున్న ప్రశ్నలకు సమాధానం ఎవరు చెబుతారు..?




**ఎడిటర్, పెన్ పవర్ భీమవరం/ తాడేపల్లిగూడెం, మే 27:** ఒకప్పుడు క్రమశిక్షణ, పరస్పర నమ్మకానికి ప్రతీకగా నిలిచిన పోలీస్ శాఖలో ఇప్పుడు అనుమానాల మేఘాలు కమ్ముకుంటున్నాయా..? తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్ చుట్టూ ఇటీవల వినిపిస్తున్న చర్చలు ఇదే ప్రశ్నను ముందుకు తెస్తున్నాయి.

స్టేషన్‌లో జరుగుతున్న అంతర్గత వ్యవహారాలు, కొంత సమాచారం బయటకు వస్తుండటంతో "ఎక్కడో లీకేజీ జరుగుతోంది" అనే అనుమానం కొందరు అధికారుల్లో పెరిగిందనే ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో సొంత సిబ్బందిపైనే నిఘా పెరిగిందని, కొందరిపై ప్రత్యేక దృష్టి పెట్టారనే చర్చలు ఉద్యోగ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

అయితే ఈ ప్రచారాల వెనుక వాస్తవం ఏమిటి..? నిజంగానే సమాచార లీకులపై ఆందోళన ఉందా..? లేక ఇది అంతర్గత విభేదాల ప్రతిఫలమా..? అనే ప్రశ్నలకు సమాధానాలు మాత్రం ఇంకా బయటకు రావాల్సి ఉంది.

ఇదే సమయంలో మీడియా ప్రతినిధుల ఫోన్ కాల్స్‌పై నిఘా ఉందనే వార్తలు కూడా చర్చనీయాంశంగా మారాయి.

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం...

ఇదే సమయంలో పెన్ పవర్ ప్రతినిధులు, ముఖ్యంగా ఈ కథనాలపై పనిచేస్తున్న జర్నలిస్టులు జాగ్రత్తగా ఉండాలని న్యాయ నిపుణులు సూచించారు.. వ్యక్తిగత గోప్యత, కమ్యూనికేషన్ భద్రత పై చట్టబద్ధ అనుమతులు లేకుండా ఎవరైనా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడితే అది తీవ్రమైన న్యాయపరమైన సమస్యలకు దారి తీసే అవకాశం ఉందని న్యాయ నిపుణులు చెబుతున్నారు.

అధికార వ్యవస్థలో పరస్పర విశ్వాసం దెబ్బతింటే దాని ప్రభావం పరిపాలనపై పడే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ప్రజల్లో వినిపిస్తున్న ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టత ఇస్తారా..? లేక ఈ అనుమానాలు మరింత పెరుగుతాయా..? అనేది వేచి చూడాల్సి ఉంది.

**ఎపిసోడ్ -15**

**ఎమ్మార్వో రాసలీలలు**

**బుజ్జి కోసం పెంటపాడు నుండి తాడేపల్లి గూడెం వస్తున్నాడా..?**

**మాన్యువల్ ఎఫ్.ఏం.సీ సంగతి ఏంటి చిలక్కొట్టుడు సునీల్..?**

**శాఖపరమైన చర్యలు ఉంటాయా..?**

**చదువుతూనే ఉండండి పెన్ పవర్... ప్రశ్నించడం మన హక్కు.**

## ఆడబిడ్డల వల్లే విజయం.. ఇది మహిళా మహానాడు

**పెన్ పవర్ డెస్క్:** ఇటీవలి ఎన్నికల విజయంలో మహిళలు కీలక పాత్ర పోషించారని, అందుకే ఈ మహానాడును వారికి అంకితం చేస్తూ 'మహిళా మహానాడు'గా ప్రకటిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వర్చువల్ విధానంలో జరిగిన మహానాడు సభలో ఆయన మాట్లాడుతూ, మహిళలు, యువత భవిష్యత్తే తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని

స్పష్టం చేశారు.మహిళల ఆర్థిక స్వావలంబన కోసం 'స్త్రీ శక్తి' ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 'దీపం 2.0' కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చంద్రబాబు వివరించారు. రానున్న రోజుల్లో 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జెన్ జీ, జెన్ ఆల్ఫా తరం ఆలోచనలకు అనుగుణంగా విధానాలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఏఐ, ఏరోస్పేస్, సెమీ కండక్టర్స్ వంటి ఆధునిక రంగాలకు ఆంధ్రప్రదేశ్‌ను చిరునామాగా మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' స్థానంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేస్తున్నామని, దీని ద్వారానే 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని అన్నారు. ఫైటర్ జెట్, బుల్లెట్ మోటార్‌సైకిల్ వంటి ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇచ్చామని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టులను, 5,757 కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేసిందని చంద్రబాబు వెల్లడించారు. తమ పార్టీ వచ్చే ఎన్నికల కోసం కాకుండా, వచ్చే తరాల భవిష్యత్తు కోసం పనిచేస్తుందని పునరుద్ఘాటించారు. ఆకాశమే హద్దుగా అవకాశాలను అందిపుచ్చుకోవాలని యువతకు ఆయన పిలుపునిచ్చారు.

## ఓటరు జాబితాలో పేరు లేకపోతే పౌరసత్వం పోయినట్లు కాదు

- మొదటి పేజి తరువాయి

కూడిన ధర్మాసనం ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఓటరు జాబితా సవరణ కేవలం ఎన్నికల్లో పాల్గొనేందుకు మాత్రమే పరిమితమని పేర్కొంది. ఓటరు జాబితాలో పేరు చేర్చాలా? వద్దా? అని నిర్ణయించే అధికారం మాత్రమే ఎన్నికల సంఘానికి ఉందని స్పష్టం చేసింది. అంతేకానీ ఒక వ్యక్తి పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు ఈసీకి లేదని తెలిపింది.

**అనుమానిత పేర్లు కేంద్రానికి**

పౌరసత్వంపై అనుమానంతో ఓటరు జాబితా నుంచి తొలగించిన వారి పేర్లను మాత్రం కేంద్ర హోం శాఖకు పంపాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ వివరాలను నాలుగు వారాల్లోగా కేంద్ర ప్రభుత్వానికి అప్పగించాలని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో గత కొంతకాలంగా ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు తెరపడింది.

**ఎన్నికలలోపే తేల్చాలి**

కేంద్ర ప్రభుత్వం ఈ వివరాలను అందుకున్న తర్వాత పౌరసత్వ చట్టం 1955 ప్రకారం ఆయా వ్యక్తుల పౌరసత్వ క్లెయిములపై విచారణ జరపాలని కోర్టు పేర్కొంది. తదుపరి అసెంబ్లీ లేదా స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే ఈ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. ఒకవేళ విచారణలో వారు భారత పౌరులని తేలితే వెంటనే వారి పేర్లను మళ్లీ ఓటరు జాబితాలో పునరుద్ధరించాలని సుప్రీంకోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది.

## ప్రధాని మోదీతో 20 నిమిషాలు సీఎం విజయ్ భేటీ.. పలు విజ్ఞప్తులు

దేశ రాజధాని ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కలిశారు. తన మొదటి అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానితో 20 నిమిషాల పాటు సమావేశమైన ముఖ్యమంత్రి, తమిళనాడుకు సంబంధించిన వివిధ అంశాలపై విజ్ఞప్తి చేశారు. నెదర్లాండ్స్ నుంచి ఇటీవల పురాతన రాగి ఫలకాలను తిరిగి తీసుకువచ్చినందుకు ప్రధాని మోదీకి విజయ్ ధన్యవాదాలు తెలిపారు.మేకెదాటు ప్రాజెక్టుకు కర్ణాటకకు అనుమతి ఇవ్వవద్దని ప్రధానిని కోరారు. ఈ ప్రాజెక్టు వల్ల తమిళనాడులోని దిగువ ప్రాంతాల్లో నీటిలభ్యతపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, రాష్ట్రంలో ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ప్లే చేయడానికి అనుమతించాలని కోరారు.విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో వందేమాతరం గీతాన్ని మొదట పూర్తిస్థాయిలో ఆలపించారు.

ఆ తర్వాత జాతీయ గీతం జనగణమన, తమిళ గీతాన్ని ఆలపించారు. ఈ నేపథ్యంలో విజయ్ తొలుత రాష్ట్ర గీతాన్ని ప్లే చేయడానికి అనుమతించాలని కోరారు.కర్ణాటక, తమిళనాడు

రాష్ట్రాల సరిహద్దుల్లో ఏకపక్షంగా ఏ ప్రాజెక్టు నిర్మించినా అది కావేరీ జల ట్రిబ్యునల్, సుప్రీంకోర్టు తీర్పు స్ఫూర్తికి విరుద్ధమని ప్రధాని మోదీ దృష్టికి సీఎం విజయ్ తీసుకువచ్చారు. అలాంటి మేకెదాటు ప్రాజెక్టుకు కేంద్రం అనుమతించకూడదని కోరారు. ఈ మేరకు జలశక్తి మంత్రిత్వ శాఖను ఆదేశించాలని కోరారు.

## ఆఫ్‌లైన్ అయినా, హైబ్రిడ్ మోడల్ అయినా టీమ్ 11 కి బ్యాటింగ్ తప్పదు

- మొదటి పేజి తరువాయి

ప్రత్యేక పరిస్థితుల్లో హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తున్నాం. మనం హైబ్రిడ్ మోడల్ అనగానే టీమ్ 11 సంబరాలు చేసుకున్నారంట. ఆఫ్‌లైన్ అయినా, హైబ్రిడ్ మోడల్ అయినా టీమ్ 11 కి బ్యాటింగ్ తప్పదు" అని స్పష్టం చేశారు.

**లెజెండ్... అన్న ఎన్టీఆర్!**

విశ్వవిఖ్యాత నట సార్వభౌమ శ్రీ నందమూరి తారక రామారావు గారు దేశానికి లెజెండ్. తెలుగువారి ఆత్మ గౌరవం, తెలుగు వారి పౌరుషం ఎన్టీఆర్. సినిమాల్లో కానీ, రాజకీయాల్లో కానీ ఆయన ట్రెండ్ ఫాలో అవ్వలేదు.. ట్రెండ్ సెట్ చేశారు. ఆయన రికార్డులు బద్దలు కొట్టడం ఎవరివల్లా సాధ్యం కాదు. దేశానికి సంక్షేమం, అభివృద్ధి పరిచయం చేసింది ఎన్టీఆర్. 2 రూపాయలకు కిలో బియ్యం, పెన్షన్, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్లు, గురుకుల పాఠశాలలు, మధ్యాహ్న భోజన పథకం, పటేల్-పట్వారీ విధానం రద్దు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటు, రోడ్ల నిర్మాణం, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు వంటివి ప్రవేశపెట్టింది ఎన్టీఆర్. స్త్రీశక్తిని మొదట గుర్తించింది, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చింది, మహిళల కోసం ప్రత్యేకంగా పద్మావతి యూనివర్సిటీ పెట్టింది, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చింది అన్న ఎన్టీఆర్... అని లోకేశ్ ప్రశంసించారు.

## ఎబోలా ముప్పు: భారత్‌లో లేదు.. కానీ నిఘా తీవ్రం!

- మొదటి పేజి తరువాయి

ఇప్పటివరకు ఎలాంటి కేసులు నమోదు కాలేదని స్పష్టం చేసింది. అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో నిఘాను తీవ్రం చేసింది. విమానాశ్రయాలు, సరిహద్దుల్లో తనిఖీలను పటిష్ఠం చేసింది. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని కేంద్ర ఆరోగ్య శాఖ భరోసా ఇచ్చింది.

బెంగళూరులో అనుమానిత కేసు నెగెటివ్

ఇటీవల ఉగాండా నుంచి కర్ణాటకకు వచ్చిన ఓ వ్యక్తికి ఒళ్లు నొప్పులు రావడంతో అధికారులు ముందస్తు జాగ్రత్తగా బెంగళూరులో ఐసోలేషన్‌లో ఉంచారు. ఆ వ్యక్తి నుంచి సేకరించిన నమూనాలను పూణెలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపారు. ఆ పరీక్షల్లో అతనికి ఎబోలా నెగెటివ్ అని తేలడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఆఫ్రికా నుంచి వచ్చారనే కారణంతోనే ఈ ముందస్తు పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు స్పష్టం చేశారు.

**విమానాశ్రయాల్లో గట్టి నిఘా**

ప్రస్తుత గ్లోబల్ హెల్త్ ప్యాటర్న్‌ను గమనిస్తూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం అన్ని రకాల పబ్లిక్ హెల్త్ ప్రొటోకాల్స్‌ను అమలు చేస్తోంది. దేశంలోకి వైరస్ ప్రవేశించకుండా ఎంట్రీ పాయింట్లు, అంతర్జాతీయ విమానాశ్రయాల వద్ద నిరంతర స్క్రీనింగ్ ప్రక్రియను కొనసాగిస్తోంది. వైరస్ ముందస్తు గుర్తింపు కోసం దేశవ్యాప్త రెస్పాన్స్ మెకానిజంను మరింత బలోపేతం చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

**ఆఫ్రికాలో విస్తరణ**

మరోవైపు ఆఫ్రికా ఖండంలో బుండిబుగ్యో ఎబోలా వేరియంట్ తీవ్రత భయాందోళనలు కలిగిస్తోంది. కాంగోలో ఇప్పటివరకు 101 అధికారిక కేసులు, 10 మరణాలు నమోదైనట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ అధినేత టెడ్రోస్ అధానోమ్ తెలిపారు. అయితే క్షేత్రస్థాయిలో మరో 900కి పైగా అనుమానిత కేసులు, 220 మరణాలు పరిశీలనలో ఉన్నాయని, వైరస్ ఉద్ధృతి అంచనాలకు మించి ఉందని హెచ్చరించారు. పొరుగు దేశమైన ఉగాండాలోనూ ఇద్దరు వైద్య సిబ్బందితో కలిసి మొత్తం ఏడు కేసులు నమోదయ్యాయి.

# గూడు దొరికినా...
# గతుకులు మారని 'టిడ్కో' బతుకులు!




**ములగాడ, పెన్ పవర్ , మే 27 :**సొంతింటి కల సాకారమైందన్న పేదల ఆనందం మూణ్ణాళ్ల ముచ్చటగానే మిగిలిపోతోంది. విశాఖపట్నం ములగాడ పరిధిలోని టిడ్కో గృహాల దుస్థితిని గమనిస్తే, ప్రభుత్వాల ప్రాధాన్యతలు ఎక్కడ తప్పుతున్నాయో స్పష్టమవుతోంది. పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వడం ఎంత ముఖ్యమో, వారు అక్కడ గౌరవంగా, సురక్షితంగా జీవించడానికి అవసరమైన కనీస మౌలిక వస తులు కల్పించడం కూడా అంతే ముఖ్యం. కానీ, ములగాడ టిడ్కో కాలనీలో మాత్రం ప్రాథ మిక సౌకర్యాలు పూర్తిగా కల్పించకుండానే గృహప్ర వేశాలు చేయించడం అధికారుల బాధ్యతారా హిత్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది.

చీకట్లోనే జీవితాలు.. విషజంతువుల భయాలు

ఒక నివాస ప్రాంతంలో కనీస అవసరమైన వీధి దీపాలు లేకపోవడం అత్యంత శోచనీయం. చీకటి పడితే చాలు ఈ కాలనీలు అంధకారంలో మునిగిపోతున్నాయి. రోజువారీ కూలీ పనులకు వెళ్లి రాత్రి వేళల్లో ఇళ్లకు చేరుకునే కార్మికులు, మహిళలు, పిల్లలు బయటకు రావడానికే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. వీధి దీపాలు లేకపోవడంతో తోడుగా విషజంతువుల సంచా రం పెరిగిపోవడం స్థానికుల ప్రాణాలకే ముప్పు గా మారింది. ఏదైనా ప్రమాదం జరిగాక స్పందిం చడం కంటే, ముందే హెచ్చరిస్తున్నా అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు న్నారో అర్థం కావడం లేదు.

గొంతు ఎండిపోతున్నా గాలికే వదిలేశారా?

కూడు, గూడుతో పాటు మనిషికి అత్యంత ఆవశ్యకమైనది తాగునీరు. ప్రతి బ్లాక్‌కు కనీసం ఒక ఉమ్మడి తాగునీటి కొళాయి కూడా సక్రమం గా లేకపోవడం, ఉన్నా నీరు రాకపోవడం ఘోర మైన విషయం. ఇళ్లయితే ఇచ్చారు కానీ, దాహా ర్తిని తీర్చే మార్గాన్ని మాత్రం గాలికే వదిలేశారు. దీనికి తోడు కాలనీల్లో చెత్తాచెదారం పేరుకుపో యి, పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా పడకేసింది. కనీసం మురికిని శుభ్రం చేసే సిబ్బంది కూడా లేకపోవడంతో ఈ ప్రాంతాలు త్వరలోనే రోగాల నిలయాలుగా మారే ప్రమాదం పొంచి ఉంది.

తుది పలుకు కేవలం గృహాలు నిర్మించి, చేతులు దులుపుకుంటే ప్రభుత్వ లక్ష్యం నెరవేరదు. లబ్ధి దారుల ఆవేదనను, ఆక్రోశాన్ని అధికార యం త్రాంగం తక్షణమే గుర్తించాలి. ములగాడ టిడ్కో కాలనీలో యుద్ధప్రాతిపదికన వీధి దీపాలు ఏర్పాటు చేయాలి, నిరంతర తాగునీటి సరఫ రాను పునరుద్ధరించాలి, మరియు పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలి. పేదల 'సొంతింటి కల'ను కన్నీటి కలగా మార్చకుండా, పాలకులు తక్షణ చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుకుంటు న్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## తాడేపల్లిలో వైఎస్ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కె.కె రాజు



**విశాఖ, పెన్ పవర్, మే 27 :**తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం లో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న అనంతరం, మాజీ ముఖ్యమంత్రి ను విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా విశాఖప ట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాలకు చెందిన పార్టీ నాయకులతో కలిసి సమావేశం అనంతరం ఆయనతో పలు రాజకీయ, పార్టీ బలోపేత అంశాలపై చర్చించినట్లు సమాచారం.

పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత బ లోపేతం చేసి ప్రజలకు చేరువ కావాలని నాయ కులకు దిశానిర్దేశం చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి

## పొదుపు మహానాడు - ఖర్చు భరించడమే మహా కష్టం

**ఖర్చు భరించలేక తలలు పట్టుకుంటున్న తెలుగు తమ్ముళ్లు**

**వార్డుల పరిధిలో రెండు రోజుల మహానాడు ఖర్చు ఎంత ? భరించేది ఎవరు ?**

**మహానాడు ఖర్చు భరించినా అభ్యర్థికి "టికెట్ దక్కేనా!"**



**విశాఖ తూర్పు,పెన్ పవర్,మే 27:** పొదుపు దేవుడెరుగు మహానాడు ఖర్చు భరించేదెలా ! తలలు పట్టుకుంటున్న తెలుగు తమ్ముళ్లు.గతంలో మహానాడుకు తరలి వెళ్లేందుకు నియోజకవర్గల వారీగా నియోజకవర్గానికి రెండు లేదా మూడు బస్సులు ద్వారా మహానాడుకు తరలి వెళ్లేవారు.ప్రభుత్వం పథకాలను ప్రజలకు తెలియపరిచేందుకు పథకాలను ప్రారంభించేందుకు భారీ ఖర్చుతో వర్చువల్ గా పథకాలను ప్రారంభించే వారు. టిడిపి నిర్వహించే మహానాడు కార్యక్రమాలను పొదుపు మంత్రాన్ని పాటించిన ప్రభుత్వం, ప్రభుత్వ పథకాలకు ఇదే పొదుపు మంత్రం పాటించనుందా! ఇది ఇలా ఉండగా నియోజకవర్గాల పరిధిలో వార్డులు,క్లస్టర్ల పర్యవేక్షణలో నిర్వహించే మహానాడు కార్యక్రమాలకు లైవ్ టెలికాస్ట్ స్క్రీన్లు, మహానాడు నిర్వహించే ప్రాంగణాలు, అల్పాహారం భోజనాల ఖర్చులు భరించేది ఎవరు ? రానున్న రోజులలో స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొంతమంది నాయకులను అభ్యర్థులుగా ప్రతినిధులు వారికి భరోసా ఇవ్వడం, ఇదే సమయంలో మహానాడు నిర్వహించడం, మహానాడు ఖర్చులు వారిపై పడడం వారికి తలకు మించిన భారంగా మారింది. అప్పుపాలై ఏదోలా మహానాడు ను గట్టెక్కిచాలి అని అనుకున్నా ప్రజా ప్రతినిధులు మాటపై నిలబడతారా లేదా అన్నది ప్రశ్నార్థకం?మహానాడు ఖర్చులు తలక మించిన భారమైనప్పటికీ రానున్న స్థానిక ఎన్నికల అభ్యర్థుల ఖరారు ఈ మహానాడు వారికి ఒకింత ఊరటం ఇస్తుందనే నమ్మకం వారిది!

మేమే అభ్యర్థులం అని చెప్పుకునే వారికి ఈ మహానాడు వారికి ఒక వేదిక అవుతుంది.వ్యక్తిగతంగా ప్రజలలో నాయకులలో కార్యకర్తలలో వారికి ప్రత్యేక గుర్తింపు,అభ్యర్థి స్థానం ఏర్పడనుంది,ఒకరకంగా అభ్యర్థికి ఇది ఒక బల నిరూపనే,,

కొసుమెరుపు: మహానాడు రెండు రోజులు సమావేశాల వేదికలు,భారీ స్క్రీన్లు ఏర్పాట్లు,అల్పాహారం, పసందైన విందు భోజన ఏర్పాట్లు,గ్రూపులో ఆలుకలు బుజ్జగింపులు,అందరినీ ఒకే తాటిపైకి తీసుకురావడం, మండే ఎండలకు తోడు ప్రత్యేక ఏర్పాట్లు మహానాడు నిర్వాహకునికి కత్తిమీద సామే,,!

## వర్చువల్ హైబ్రిడ్ పద్ధతిలో పసుపు పండుగ

- టిడిపి మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య ఆధ్వర్యంలో ముంచంగిపుట్టు మండలంలో మహానాడు కార్యక్రమం.
- అధిక సంఖ్యలో పాల్గొన్న పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే27.**వర్చువల్ విధానంలో పసుపు పండుగ మహానాడు మొదటి రోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముంచంగిపుట్టు మండల టీడీపీ అధ్యక్షురాలు అధ్యక్షతన పర్తపుట్టులో జరిగిన మహానాడులో భారీగా పార్టీ నాయకులు పసుపు సైనికులు పాల్గొని విజయవంతం చేశారు. వర్చువల్ హైబ్రిడ్ మోడ్ లో జరిగిన మహానాడు కార్యక్రమంపై టీడీపీ మండల అధ్యక్షురాలు సంధ్య తెలిపిన వివరాల ప్రకారం..ఈ ఏడాది తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 2026 వార్షిక 'మహానాడు' కార్యక్రమం హైబ్రిడ్ విధానంలో విజయవంతంగా మొదటి రోజు ముగిసిందనీ, కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు వర్చువల్ పద్ధతిలో ముంచంగిపుట్టు మండలంలో భారీ ఎత్తున భాగస్వామ్యం అయ్యారన్నారు. ఈ సరికొత్త డిజిటల్ మాస్టర్ ప్లాన్ అద్భుతమని, పార్టీ శ్రేణులతో మమేకమవుతూ ముందుకు సాగుతున్న ఈ డిజిటల్ పండుగలో అందరు ఆన్‌లైన్‌లో పాలుపంచుకునందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. సాంకేతికతను జోడించి క్లస్టర్ల వారీగా ఏర్పాటు చేసిన ఈ డిజిటల్ మహానాడులో పార్టీ శ్రేణులు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్ని పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి పార్టీ తీసుకుంటున్న తీర్మానాలకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని వెల్లడించారు. టీడీపీ మహానాడు 2026 హైబ్రిడ్ విధానంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన ఈ హైబ్రిడ్ మహానాడులో ఆన్‌లైన్ ద్వారా మొదటి రోజు విజయవంతం అయ్యిందని, డిజిటల్ వేదికగా నూతన ఓరవడికి శ్రీకారం చుడుతున్న పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకు, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి నారా లోకేష్ కు పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పసుపు సైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్త సుజనకోటలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

- సిసి రోడ్డు సౌకర్యంలేక వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు.
- సుమారుగా 600మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే27.**మండలంలోని సుజనకోట పంచాయతీ కొత్త సుజన కొత్త సుజనకోటలో తక్షణమే సుమారు 600 మీటర్ లు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు గణపతి, బుజ్జి, కాసు బాబు, గురు, జయరాం ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ.. గత కొన్ని ఏళ్లుగా సీసీ రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ వారి నుండి ఎటువంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్న 40 కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్న తమ గ్రామానికి సిసిరోడ్డుసౌకర్యం కల్పనలో విఫలమవుతున్నారన్నారు. సిసిరోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎన్నో దఫాలుగా విన్నవించు కున్నప్పటికీ అధికారుల స్పందన కరువైందని వారు విచారం వ్యక్తం చేశారు. కుమ్మరిపుట్టు రోడ్డు నుండి తమ వీధి వరకు సుమారు 600 మీటర్ల సీసీ రోడ్డు సౌకర్యం కల్పిస్తామని అధికారులు హామీలు ఇస్తున్నారు తప్ప తిరిగి వెళ్లి తమ గ్రామం వైపు దృష్టి సారించడం లేదని వారు పేర్కొంటున్నారు. వర్షాకాలంలో విద్యార్థులు బడికి వెళ్లాలన్న, గ్రామస్తులు వివిధ పనులు నిమిత్తం బయటికి వెళ్లాలన్న బురదమయంగా మారుతున్న రోడ్డులోనే రాకపోకలు సాగించే పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారుల స్పందించి కొత్త సుజనకోట




గ్రామానికి సీసీ రోడ్డు సౌకర్యం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దాసు, ఆర్ లంబు గోపాల్, రాజు, లక్ష్మణ్, మధు, మురళి, మొదనో తదితరులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## జనాభా గణన, ఓటర్ల మ్యాపింగ్ పక్కాగా జరగాలి

**ఆకస్మితిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నిషాంతి. టి**


**అరకులోయ పెన్ పవర్ 27 :**అరకు మండలం యండపల్లి వలస గ్రామంలో జరుగుతున్న జనాభా గణన (సెన్సస్) ప్రక్రియను, ఓటర్ల జాబితా మ్యాపింగ్ విధానాన్ని జిల్లా కలెక్టర్ నిషాంతి.టి బుధవారం ఆకస్మికంగా ఈతనిఖీ చేశారు.

క్షేత్రస్థాయిలో ఎన్యూమరేటర్లు, బూత్ లెవెల్ అధికారులు (బిఎల్వోలు ) నిర్వహిస్తున్న విధులను ఆమె స్వయంగా పరిశీలించి, ఫోన్ ద్వారా ఎన్యుమరేషన్ యాప్ రికార్డులను తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులకు, కిందిస్థాయి సిబ్బందికి జన గణన సర్వే, ఓటర్ ల మ్యాపింగ్ పై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

పోలింగ్ కేంద్రంతో మ్యాపింగ్ చేయకుండా ఏ ఒక్క ఓటర్ బయట ఉండకూడదని, జనాభా గణన అత్యంత ప్రతిష్టాత్మకమైనదన్నారు. మండలంలో వంద శాతం ఓటరు మ్యాపింగ్ చేపట్టాలనీ, జనగణన పారదర్శకంగా చేపట్టాలని సూపర్వైజర్లకు , ఎన్యూమరేటర్లకు కలెక్టర్ సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

100% ఓటర్ల మ్యాపింగ్, అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ వో లు ) అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఓటర్ల జాబితా మ్యాపింగ్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు, సూపర్వైజర్స్, బిఎల్ఓ లు సమన్వయంతో పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, గిరిజన ప్రాంతాల భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సిబ్బంది అంతా సమన్వయంతో లక్ష్యాన్ని పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. జనగణన నమోదు, మ్యాపింగ్ పై గ్రామస్తులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడారు.ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి (ఎఫ్ ఏ సి )ఎంవీఎస్ లోకేశ్వరరావు, అరకు ఎంపీడీవో వి. ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో పిఆర్ కె.వి.ఏ సత్యారావు, ఎన్యుమరేషన్ సూపర్వైజర్ ఏ పై పాత్రుడు, బిఎల్ ఓస్ కె దశరదరావు, జి మనీషా పడాల్, భవాని, జి ధర్మరాజు, కె రఘునాద్, స్థానిక రెవెన్యూ అధికారులు, జనాభా గణన సూపర్వైజర్లు, ఈఆర్ఓలు సంబంధిత ప్రభుత్వ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సెల్ ఉన్న... సిగ్నల్ నిల్...!

**బాలారం, కంటారం, కించలి, బకులూరు గ్రామాల ఎయిర్టెల్ వినియోగదారుల ఆవేదన**



**కొయ్యూరు, పెన్ పవర్ మే 27:** నెల రోజులు రీఛార్జ్ చేసుకుని 15 రోజులు కూడా ఎయిర్టెల్ సిగ్నల్ లేకపోవడంతో వారి కష్టాలు వర్ణనాతీతం. మండలంలోని బాలారం, కంటారం, బకులూరు పంచాయతీలకు నెలల తరబడి ఎయిర్టెల్ సిగ్నల్ లేకపోవడంతో విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్యరీత్యా అత్యవసర సమయాల్లో సిగ్నల్ లేకపోవడంతో మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి ఎయిర్టెల్ అధికారులపై మండిపడుతున్నారు. నెలల తరబడి రీఛార్జిలు చేయించుకున్న కనీసం నెలలో వారం రోజులు కూడా పనిచేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అలాగే బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ కూడా అంతంత మాత్రంగా పనిచేయడంతో చుట్టుపక్కల గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు త్వరితగతిన ఎయిర్టెల్, బిఎస్ఎన్ఎల్ సమస్యలు పరిష్కరించి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని, లేకపోతే చుట్టుపక్కల గ్రామస్తులతో నిరాహార దీక్ష చేయడానికి వెనుకాడబోమని ఆమె అన్నారు.

## నౌపడా లో వైభవంగా మహానాడు వేడుకలు



**టెక్కలి, పెన్ పవర్ మే 27** : సంతబొమ్మాళి మండలం నౌపడా లో మండల తెదేపా అధ్యక్షుడు సుగ్గు శాంతి స్వరూప్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మహానాడు వేడుకలు వైభవంగా జరిగాయి. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నౌపడ కస్టర్ పరిధిలో వందలాదిమంది కార్యకర్తలు తరలివచ్చి దృశ్య శ్రవణం ద్వారా అమరావతిలో చేపట్టిన మహానాడు వేడుకలు ప్రత్యేక ప్రసారం ద్వారా వీక్షించారు. మహిళా శక్తి, యువ శక్తి, తదితరులు వివిధ అంశాల పైన చర్చించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు అట్టాడ రాం ప్రసాద్, జీరు భీమారావు, పుక్కల్ల శ్రీనివాసరావు,కర్రి విష్ణు మూర్తి, సూరాడ ధనరాజు, వాడరేవు కృష్ణరావు, కర్రి రామిరెడ్డి, పరపటి రాజశేఖర్, సూరాడ దాసురాజు, జీరు సుందర రావు, బైపల్లి మోహనరావు, బొడ్డేపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



**టెక్కలి, పెన్ పవర్ మే 27 :** సంతబొమ్మాలి మండల కేంద్రం లోని శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా బుధవారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అలాగే విద్యార్థిని విద్యార్థులకు ఇండోర్ గేమ్స్ చదరంగం, క్యారమ్స్ ఆటలు ఆడించామని గ్రంథాలయ అధికారి కె. రామకృష్ణ తెలిపారు. ఈ వేసవి సెలవుల్లో గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## టీడీపీ మహానాడులో అమరులైన నేతలు, కార్యకర్తలకు ఘన నివాళులు

**పార్టీ కోసం సేవలందించిన వారిని ఎప్పటికీ మరవం : వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 27** : తెలుగు దేశం పార్టీ 44 ఏళ్ల ప్రస్థానంలో కార్యక ర్తలే పార్టీకి ఊపిరిగా నిలిచారని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. మంగళగిరి లో నిర్వహిస్తున్న టీడీపీ మహానాడు కార్యక్ర మంలో మరణించిన పార్టీ నాయకులు, కార్యక ర్తలకు ఘన నివాళులు అర్పిస్తూ ఆయన మా ట్లాడారు. టీడీపీ కార్యకర్తలు క్రమశిక్షణ, అంకిత భావం, నీతి నిజాయతీలకు మారుపేరు గా నిలుస్తారని అన్నారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్న పుడు ప్రజా సమస్యలపై పోరాడుతూ, అధికా రంలో ఉన్నప్పుడు రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేస్తారని పేర్కొన్నారు. పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు సామాన్య కా ర్యకర్తలను గుర్తించి గౌరవించారని గుర్తు చేశా రు. అదే స్ఫూర్తితో నారా చంద్రబాబు నాయు డు, నారా లోకేష్లు సామాన్య కార్యకర్తలకు ఎమ్మెల్యేలు, ఎంపీలు వంటి కీలక పదవులు కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించిన పలువురు నాయకులు, కార్యకర్తలను కోల్పోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నం హనుమంతరాయ చౌదరి, గుండా అప్ప ల సూర్యనారాయణ, నూతలపాటి నాగభూ షణం, రాజాసాకిదేవి ప్రసన్న అప్పలనరసింహ రాజు, పల్లా సింహాచలం, తమ్మినేని మోహన్ రావు తదితరులకు మహానాడు వేదికగా ఘన నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు.

# కార్యకర్తలతో కలిసి మహానాడు వీక్షించిన గంటా



**భీమిలి, పెన్ పవర్, మే 27 :** నియోజకవర్గంలోని వివిధ క్లస్టర్లలో బుధవారం నిర్వహించిన మహానాడు కార్యక్రమాలను భీమి లి ఎమ్మెల్యే సందర్శించారు. భీమిలి, తగరపు వలస, జీవీఎంసీ 6వ వార్డు తదితర ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మై టీడీపీ యాప్ ద్వారా డిజిటల్ హాజరు నమో దు చేసుకున్నారు. మహానాడులో ముఖ్యమం త్రి , ఐటీ శాఖ మంత్రి ప్రసంగాలను కార్యకర్తలతో కలిసి వీక్షించారు. పార్టీ నిర్దేశించిన విధంగా కార్య క్రమ నిర్వహణ జరగాలని స్థానిక క్లస్టర్ బాధ్యు లకు సూచించారు. మహానాడుకు హాజరైన కార్యకర్తల కోసం ఏర్పాటు చేసిన భోజన ఏర్పా ట్లను పరిశీలించి, రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుం డా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కార్యకర్తలు, నాయకులు క్రమశిక్షణకు ప్రాధాన్య మిస్తూ మహానాడు విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పడు, సరగడ అప్పారావు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, కనకల అప్పల నాయుడు, చురకల రమణ, పొట్నూరు రాము, మాన్యాల సోంబాబు, గరే గుర్నాథ్, పోలిశెట్టి నాగేశ్వరరావు, లొడగల జానకిరాం తదితరులు పాల్గొన్నారు.

## నాయకులు కార్యకర్తల ఐక్యతే దేశం పార్టీకి అసలైన బలం..



మహానాడులో శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు

**చీపురుపల్లి పెన్ పవర్ మే 27**:తెలుగుదేశం పార్టీకి నాయకులు కార్యకర్తలు ఐక్యతే ప్రధాన బలమని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. బుధవారం నాడు చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన మహానాడు క్లస్టర్ సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ ఆశయాలు, సీఎం చంద్రబాబు విజన్, లోకేష్ గారి స్ఫూర్తితో ముందుకు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రజలకు మెరుగైన సేవలు అందజేస్తుందన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా కీర్తింప చేసిన ఘనత మహానాయకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావుకే దక్కుతుందన్నారు. ఆయన ఆశయాలే పార్టీకి ఆదర్శమని నాటి నడి మహిళలకు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎన్టీఆర్ కల్పించిన గౌరవాన్ని నీటికి చంద్రబాబు నాయుడు పాలనలో పూర్తిస్థాయిలో వర్తింప చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి శ్ర నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి వల్లే రాష్ట్రం నేడు మళ్లీ అభివృద్ధి పథంలో పయనిస్తోందని, సంక్షేమం, ప్రగతి కలయికతో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చారిత్రాత్మక నిర్ణయాలను గ్రామ స్థాయిలోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే యువతకు భరోసా ఇస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, యువనేత నారా లోకేష్ నాయకత్వ స్ఫూర్తితో ప్రతి కార్యకర్త పనిచేయాలని, లోకేష్ బాటలో గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత సమర్థవంతంగా బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.ప్రజల కష్టాలను తీర్చడమే ఈ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలన సాగుతోందని పేర్కొన్నారు. మహానాడు-2026 మహోత్సవాన్ని దిగ్విజయం చేయడం కోసం అహర్నిశలు శ్రమించిన నియోజకవర్గ తమ్ముళ్లకు అభినందనలు తెలుపుతూ, మహానాడు వేదికగా ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై స్థానిక నాయకులతో కార్యాచరణను చర్చించారు. నాయకులు, కార్యకర్తల మధ్య ఉన్న ఐక్యతే పార్టీ విజయానికి అసలైన బలమని, ఎన్నికలు ముగిసినా విశ్రమించకుండా, గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేసేలా ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చీపురుపల్లి నియోజకవర్గం నుండి ఆర్ఈసిఎస్ పునరుద్ధరణ, ప్రతి ఎకరాకు తోటపల్లి సాగునీరు అందించే లక్ష్యాలను, చీపురుపల్లిలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కోసం ఈ సందర్భంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కే త్రిమూర్తుల రాజు, ఆర్ఇసిఎస్ మాజీ ఛైర్మన్ దన్నాన రామచంద్రుడు, అలజంగి ఎంపీటీసీ సనపతి శ్రీనివాసరావు, బీసీ సెల్ నాయకులు ముల్లు రమణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రేగాన రామారావు, వైస్ ఛైర్మన్ వలి రెడ్డి శ్రీరాములు, రావివలస మాజీ సర్పంచ్ పనస మణికంత, వలిరెడ్డి లక్ష్మణరావు, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## కార్యకర్తే అధినేతగా తొలిరోజు మహానాడు సభ సక్సెస్..!

**వైసిపి అసత్య ప్రసారాలను తిప్పి కొట్టేందుకు టీడీపీ తీర్మానం**



**కొయ్యూరు, పెన్ పవర్ మే 27:**కార్యకర్తే అధినేతగా మండల కేంద్రంలో బుధవారం సాగిన తొలి రోజు మహానాడు సభ విజయవంతం అయింది. తొలుత నేతలు టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు అన్న ఎన్టీఆర్ ఫోటోకి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

యువగళంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని నేతలు సంతోషం వ్యక్తం చేశారు. అదే సమయంలో

వైసీపీ అసత్య ప్రచారాలను తిప్పి కొట్టేందుకు ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని నేతలు సూచించారు.

తల్లికి వందనం,

అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు తదితర సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూనే

ఇంకా పలు అంశాలపై తీర్మానాలు చేయడం జరిగింది. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు గాం రమాదేవి, క్లస్టర్ ఇన్చార్జీలు బోనంగి సత్యవతి, మీనా,

కోపరేటివ్ ఛైర్మన్ సుమర్ల సాంబశివ, మాజీ ఎంపీటీసీ. శివరామరాజు, సర్పంచ్ పిటా సింహాచలం, బంటు లక్ష్మణ్. మాజీ సర్పంచ్ శంకర్రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోకల దేవి, శ్రీరాములు. పెద్ద ఎత్తున కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు. అలాగే రెండో రోజైన గురువారం మహానాడు సభ మరింత విజయవంతం చేయాలని నేతలు కార్యకర్తలకు టిడిపి మండల కార్యదర్శి తోట దొరబాబు పిలుపునిచ్చారు.

## లేబర్ కోడ్ జీవో రూల్స్ అమలు చేసిన కేంద్ర ప్రభుత్వంపై భగ్గుమన్న కార్మిక సంఘాలు.

- **అదును చూసి అమలుపరిచిన కేంద్ర ప్రభుత్వం.**
- **సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నయ్య పడాల్.**



**చింతపల్లి పెన్ పవర్ మే 27.** కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం వేచి చూచి ఎన్నికలు పూర్తి కాగానే కార్మికుల పై కక్షగట్టి లేబర్ కోడ్ రూల్స్ ను అమలు కోసం జీవోను విడుదల చేసిందని సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ మండిపడ్డారు. బుధవారం చింతపల్లిలో లేబర్ కోడ్ అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం పై కార్మిక సంఘాలు నేతలతో కలిసి జీవో కాపీలను దగ్ధం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ గత సంవత్సరం లేబర్ కోడ్ లు అమలు చేస్తే కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతుందని బ్రిటిష్ కాలం నుంచి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలు రద్దు అవుతాయి అన్న ఆలోచనతో 25 కోట్ల మంది సమ్మెలో పాల్గొన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కార్మిక వర్గ పోరాటాలను ఏమాత్రం పట్టించుకోని కేంద్ర బిజెపి మోదీ ప్రభుత్వం ఈ ఏడాది నవంబర్ ఒకటవ తేదీన భారత్ కార్మిక వర్గానికి చీకటి రోజులను అందించారని మండిపడ్డారు. లేబర్ కోడ్ లు అమలుకు భారత పార్లమెంట్ ఆమోదం తెలిపిన అనంతరం గత సంవత్సరం చేసిన సమ్మె కంటే ఈ ఏడాది 30 కోట్ల మంది రోడ్ల మీదకు వచ్చి ప్రతిఘటనను నిరసనను తెలియజేశారని వివరించారు. ఇప్పుడు అదే లేబర్ కోడ్ లు అమలుకు రూల్స్ జీవో ని విడుదల చేయడం అంటే కార్మికులు చేసే పోరాటాలకు కనీసం విలువ ఇవ్వడం లేదని అర్థమవుతుందన్నారు. కార్మికులను కట్టు బానిసలుగా చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తుందని మండిపడ్డారు. లేబర్ కోడ్ లు అమలు జరిగితే ఇప్పటివరకు ఉన్న ఎనిమిది గంటల పని విధానం పోయి 12 గంటల పని విధానం అమలవుతుందన్నారు. అంతకంటే ముందు మన రాష్ట్రంలో ఈ 12 గంటల పని విధానం అమలుకు కూటమి ప్రభుత్వం పూనుకుందన్నారు. భవిష్యత్తులో పోరాటాలు ధర్నాలు సమ్మెలు చేసే అవకాశం ఉండదన్నారు. ప్రభుత్వం విధించే రుసుము కట్టాలి లేదా ప్రభుత్వం విధించే కేసులతో జైలుకైనా వెళ్లాలని ఆయన ఆవేదన వ్యక్తం తం చేశారు. ప్రస్తుతం మనం స్వదేశీ పాలనలో ఉన్నామా లేక బ్రిటిష్ పాలనలో ఉన్నామా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రామారావు, లక్ష్మి, ప్రసాద్, మరియు సెక్యూరిటీ గార్డులు కార్మికులు పాల్గొన్నారు.

## వాటర్ షెడ్ పనులను వేగవంతం చేయాలి .



**టెక్కలి, పెన్ పవర్ మే 27 :** కోటబొమ్మాలి మండలం తేలి నీలాపురం వాటర్ షెడ్ పనులను వేగవంతం చేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పాలక సంచాలకులు బి.లవరాజు అన్నారు. ఈ మేరకు బుధవారం మండలం లోని తిలారు. చిన్న బమ్మిడి. జిఎన్ పేట. కస్తూరి పాడు గ్రామాల్లో జరుగుతున్న వాటర్ షెడ్ పనుల నిర్మాణాలను ఆయన పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఖరీఫ్ కాలం సమీపిస్తున్నందున త్వరితగతిన ఈ పనులను పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఆయన వెంట టెక్కలి ఏ. పి. డి శైలజ, కోటబొమ్మాలి ఏ.పీ.వో జి. హరిప్రసాద్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ టి. రాంబాబు, సాంకేతిక సహాయకులు ఎం రవి, రమేష్, ఇరిగేషన్ జే.ఈ డి. లోకేష్ తదితరులు ఉన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



**కొయ్యూరు, పెన్ పవర్ మే 27:**"త్రైతసిద్ధాంత ప్రబోధసేవాసమితిఇందూజ్ఞానవేదిక మజ్జివలస ఆనందాశ్రమ కమిటీ" సభ్యుల ఆధ్వర్యంలో మండలం లోని అంతాడ , పరదేశి పాకలు, బంగారమ్మ పేట, నల్లగొండ, ఎర్రినాయుడు పాకలు, కినపర్తి, చుట్టబంధ, పెదమాకవరం గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ప్రచారము బుధవారం ఇంటింటా నిర్వహించడం నిర్వహించారు. శ్రీకృష్ణ భగవానుడి కి మాత్రమే ఊరేగింపు చేయాలి దేవుడే అవతరించి ఒక మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాము. అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు, ఆయనను మాత్రమే అందరూ దైవం గా గుర్తించాలి అని ఊరి లోని వారందరికీ ఎరుక పరచుటకు ఈ ఊరు ఎరిగింపు (ఊరేగింపు) కార్యక్రమం చేయడం జరుగుతుంది అని, పూర్వం శ్రీ కృష్ణాష్టమి 11 రోజుల పాటు చేసేవారు చివరిగా చవితి రోజున ఊరేగింపు చేసి ముగించేవారు. అని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు. శ్రీ కృష్ణ పరమాత్మ ఊరేగింపు చేసిన గ్రామంలో ప్రకృతి వైపరీత్యాలు, రోగ బాధలు ప్రజలకు ఉండవు అని పూర్వం పెద్దలనెడివారు.

కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి -ఇందూ జ్ఞాన వేదిక మజ్జివలస ఆనందాశ్రమం కమిటీ అధ్యక్షుడు, సభ్యులు గౌతమ్ వర్మ గారు, వెంకట రమణ రెడ్డి, ఎస్.గోవింద, ఎం.గురప్ప లు పాల్గొన్నారు.

# టెక్కలి నియోజకవర్గంలో ఘనంగా మహానాడు



- మంత్రి అచ్చన్న పిలుపుతో కదం తొక్కిన పసుపు సైన్యం
- చంద్రబాబు, లోకేష్ ప్రసంగాలతో కార్యకర్తల్లో నూతనోత్సాహం

**టెక్కలి, పెన్ పవర్ మే 27 :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపుతో టెక్కలి నియోజకవర్గంలో టిడిపి పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. నియోజకవర్గ పరిధి లోని నాలుగు మండలాల పరిధిలో 10 క్లస్టర్లలో డిజిటల్ విధానంలో పసుపు సైన్యం నిర్వహించిన 'మహానాడు' కార్యక్రమం ఘనంగా జరిగింది.

**ఉత్సాహంగా సాగిన డిజిటల్ మహానాడు**

బుధవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఈ మహానాడు కార్యక్రమం సాయంత్రం 5 గంటల వరకు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. నియోజకవర్గంలోని 10 క్లస్టర్ల పరిధిలో ఏర్పాటు చేసిన డిజిటల్ స్క్రీన్ల ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ వేడుకల్లో ప్రత్యక్షంగా భాగస్వాములయ్యారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి నిర్వహించిన ఈ మహానాడుకు నియోజకవర్గ వ్యాప్తంగా విశేష స్పందన లభించింది.

**కార్యకర్తల్లో జోష్ నింపిన అధినేతల ప్రసంగాలు**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ అండ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేసిన ప్రసంగాలను శ్రేణులు ఆసక్తిగా తిలకించారు. అగ్రనేతల దిశానిర్దేశం, ఉత్తేజపూరిత ప్రసంగాలు క్షేత్రస్థాయి కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని, నూతనోత్తేజాన్ని నింపాయి.


కూటమి ప్రగతి ప్రస్థానంపై వివరణ

గడిచిన రెండేళ్ల కాలంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా నేతలకు, కార్యకర్తలకు వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న సర్వతోముఖాభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలను డిజిటల్ వేదికల ద్వారా సమగ్రంగా ప్రస్తావించారు

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

మహానాడు వేడుకల్లో భాగంగా నియోజకవర్గంలోని వివిధ క్లస్టర్ల పరిధిలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ విజయాలను చాటిచెప్పేలా సాగిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు మరియు దేశభక్తి గీతాలు కార్యకర్తలను, ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. డిజిటల్ వేడుకలతో పాటు సమాంతరంగా సాగిన ఈ ప్రదర్శనలు మహానాడు తొలిరోజు ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అందరిలోనూ సరికొత్త ఉత్తేజాన్ని నింపాయి. నాలుగు మండలాల పరిధిలో ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

టెక్కలి నియోజకవర్గం పరిధి లోని కోటబొమ్మాలి, టెక్కలి, సంతబొమ్మాలి, నందిగాం మండలాల టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బోయిన సత్య శ్రీనివాస్, బగాది శేషగిరిరావు, సుగ్గు శాంతి స్వరూప రెడ్డి, పినకాన జోగారావు,మాజీ పి.ఎ.సి.ఎస్ అధ్యక్షుడు కింజరాపు హరి వరప్రసాద్, రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, జిల్లా మి ల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బోయిన రమేష్, స్థానిక దేశం మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఏ.ఎం.సీ చైర్మన్ కల్లి లక్ష్మణ్ రెడ్డి, కల్లి నాగిరెడ్డి, మాజీ జెడ్పిటి.సి నంబాల పద్మ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా స్థాయి క్రికెట్ పోటీలో విజేతగా నిలిచిన భావనపాడు జట్టు



**టెక్కలి, పెన్ పవర్ మే 27 :** సంతబొమ్మాలి మండలం గొదలాం గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఉమా పాలేశ్వర స్వామి మూడవ కళ్యాణ మహోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో భావనపాడు క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది. ఈనెల 18వ తేదీ నుండి బుధవారం వరకు తొమ్మిది రోజులు క్రికెట్ టోర్నీ జరిగింది. చివరి రోజు గొదలాంబిభావనపాడు జట్లు మధ్య పోటీ జరగగా భావనపాడు టోర్నీ ఛాంపియన్ గా రాణించింది
ద్వితీ స్థానంలో గొదలాం జట్టు నిలిచింది. విజేతలకు
మాజీ జాతీయ వైట్ లిఫ్టర్ పిలక ధనంజయ్ కుమార్, బోరుభద్ర పంచాయతీ మాజీ ఎంపీటీసీ వజ్జ ప్రభాకర్ , గ్రామ పెద్దలు వసంత్ కుమార్,వాసు, ఎస్ మల్లేశ్వరరావు, తకిట నాయుడు ల చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. విజేతగా నిలిచిన భావనపాడు జట్టుకి 15000 రూపాయలు నగదు ,షీల్డ్, ద్వితీయ బహుమతిగా పదివేల రూపాయలు నగదు, షీల్డ్ ఇవ్వడం జరిగింది. రెఫరీలుగా ప్రేమ్, సురేష్ మోహన్ జగదీష్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా మాజీ జాతీయ వెయిట్ లిఫ్టర్ ధనుంజయ కుమార్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరిక దారుణ్యానికి,స్నేహ భావానికి ఎంతో సహకరిస్తాయని అన్నారు. నిర్వాహకులు శివాలయం యూత్, గ్రామ పెద్దలు ప్రజలు గెలుపొందిన వారికి అభినందించారు.

## వృద్ధులు, వికలాంగులకు దుప్పట్ల పంపిణీ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 27:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దేవరాపల్లి పంచాయతీ ఇతరోబ్బలు గ్రామంలో వృద్ధులు, వికలాంగులు, తల్లిదండ్రులు లేని పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేశారు. వృద్యాప ట్రస్ట్ సేవకుడు భూసరి బోడేశ్వరరావు (దినేష్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కాకూరు శేఖర్ చేతుల మీదుగా పదిమందికి దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు మత్స్యరాస రామ్ కిరణ్ కుమార్ రాజు, పలాస అబ్బాయి పడాల్, మాతే సోమయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంతర్ల గిరిజనుల త్రాగునీటి కష్టాలు.

- రెండు నెలలుగా త్రాగునీటి కొరకు తీవ్ర ఇబ్బందులు.
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నయ్య పడాల్. గిరిజన సంఘం మండల అధ్యక్షుడు చిరంజీవి.

**చింతపల్లి పెన్ పవర్ మే 27.** మండలంలోని అంతర్ల గిరిజనులు త్రాగునీటి కోసం రెండు నెలలుగా అవస్థలు పడుతున్నారని సి ఐ టి యు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నయ్య పడాల్, గిరిజన సంఘం మండల కార్యదర్శి సాగిన చిరంజీవి తెలిపారు. బుధవారం అంతర్ల గ్రామంలో మహిళలతో కలిసి కాళీ బిందెలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్ల గ్రామంలో సుమారు 300 కుటుంబాలు నివాసం కలిగి ఉన్నారని రెండు నెలల నుంచి త్రాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయమై పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినప్పటికీ స్పందించకపోవడం దుర్మార్గమైన చర్య అని వారు మండిపడ్డారు. చింతపల్లి లో ఉన్న పెద్ద పైపు నీటిపై ఆధారపడినప్పటికీ అక్కడి నుంచి అంతర్ల గ్రామానికి సుమారు కిలోమీటర్ దూరం నుంచి నీరు తెచ్చుకోవడానికి ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. పెద్ద పైపు నీరు అనునిత్యం ఉన్నప్పటికీ అది కేవలం ఊటనీరు మాత్రమే నని వారు తెలిపారు. గ్రామంలో ఉన్న చేతిపంపు బోరును మరమ్మత్తులు చేసినప్పటికీ నీరు సరిపోవడం లేదని తక్షణమే మోటారు మరమ్మతులు చేయించి ట్యాంకు ద్వారా మంచి నీటిని సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామ మహిళలతో కలిసి స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉద్యమాన్ని తీసుకువెళ్తామని హెచ్చరించారు.



మంచినీటి కోసం గిరిజనులు పడుతున్న అవస్థలు అధికారులకు కనపడటం లేదా అని వారు మండిపడ్డారు. వెంటనే అధికారులు స్పందించి త్రాగునీరును అంతర్లవాసులకు అందించాలని వారు డిమాండ్ చేశారు. మంచినీటిని సరఫరా చేయని పక్షంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కవడం రాములమ్మ, హేమ వతి, లక్ష్మి, దుర్గ గ్రామ మహిళలు పాల్గొని నిరసన తెలియజేశారు.

# పండగలా వర్చువల్ హైబ్రిడ్ మోడ్ లో మహానాడు

**టౌన్ ప్రెసిడెంట్ నిమ్మాది.చిట్టి ఆధ్వర్యంలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో మహానాడు కార్యక్రమం**



**సాలూరు : పెన్ పవర్. మే 27.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం మీద ఈరోజు మహానాడు ఎంతో అట్టహాసంగా ప్రారంభమైంది. అందులో భాగంగా బుధవారం ఉదయం మంత్రి సంధ్యారాణి క్యాంప్ కార్యాలయంలో టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ నిమ్మాది చిట్టి ఆధ్వర్యంలో ఎంతో సందడిగా వర్చువల్ మోడ్ లో మహానాడు కార్యక్రమం నిర్వహించగా టీడీపీ నాయకులు ఇంకా కార్యకర్తలు అలాగే అభిమానులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ మేరకు అక్కడ బారీ డిజిటల్ టీవీ స్క్రీన్ ఏర్పాటు చేయడంతో అందులో అమరావతి రాజధానిలో మహానాడు వేదికలో సీఎం చంద్రబాబు వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి లోకేష్ మహనాడు మహోత్సవం ప్రారంభించగా పార్టీ శ్రేణులు వీక్షించారు. అనంతరం చిట్టి మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ వార్షికోత్సవం ఈసారి సరికొత్త డిజిటల్ చరిత్రకు శ్రీకారం చుట్టిందన్నారు. అలాగే ఈ మహానాడు పండుగలో పాల్గొన్న టీడీపీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ నాయకులు కొనిసి. చిన్ని,అశోక్, నటరాజ్,శ్రీను,కృష్ణ,శోభారాణి వరలక్ష్మి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# రాత్రివేళల్లో బడి-పిలుస్తుంది నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

**టెక్కలి, పెన్ పవర్ మే 27 :** సంతబొమ్మాలి మండలం దండు గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడి-పిలుస్తుంది కార్యక్రమాన్ని రాత్రి వేళల్లో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నమోదుకై గత నాలుగు రోజులుగా గ్రామాల్లో పర్యటిస్తున్నారు. ఈ మేరకు చెట్లతాండ్ర, మహదేవపురం, ఆరికివలస, బృందావనం, కాశీపురము, గొల్లసీతాపురం, కోటపాడు, దండుగోపాలపురం, కొత్తూరు, వడ్డీతాండ్ర, రెయ్యిపేట, తాళ్లవలస గ్రామాలలో సాయంత్రము 6 గంటల నుండి రాత్రి 9 గంటలవరకు విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల పనితీరును వివరిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల ఇండ్లను గ్రామపెద్దలతో కలసి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల పనితీరును ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సంవత్సరము పదవతరగతి పరీక్షా ఫలితాలను 97% ఉత్తీర్ణత శాతం సాధించామని తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పిట్ట.గంగన్న మాట్లాడుతూ ప్రభుత్వము ఈసంవత్సరం ఎంతో ప్రతిష్టాత్మకంగా బడి-పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని చేపట్టామని దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యక్ష పర్యవేక్షణ కొనసాగుతుందని అన్నారు. పగటిపూట తల్లితండ్రులు చెరువు పనులకు వెళ్లడం వలన మేము ఈ కార్యక్రమాన్ని రాత్రివేళ లలో చేపడుతున్నామని జూన్ 12 వరకు ఈ కార్యక్రమం కొనసాగిస్తామని తెలిపారు. ఇప్పటికీ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న 9మంది విద్యార్థులను దండుగోపాలపురం జడ్పీ హైస్కూల్ లో చేర్పించడానికి తల్లిదండ్రులను ఒప్పించగలిగామని తెలిపారు. ఇదే స్ఫూర్తితో కృషిచేసి వివిధ గ్రామాల్లో మరొక్కసారి సందర్శించి కనీసం 30మంది ప్రైవేటు పాఠశాల విద్యార్థులను మా దండుగోపాలపురం పాఠశాలలో చేర్పించడం మా లక్ష్యమని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు, జె.శ్రీనివాసరావు, సూర్యప్రకాష్, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, అన్నాజీ, శారదాంబ, లక్ష్మీనారాయణ, మురళీధర రాజు, రాము, శ్రీధర్, విజయలక్ష్మి, లక్ష్మున్నాయుడు, కొర్లాపు.శ్రీనివాసరావు, లక్ష్మణమూర్తి,నారాయణరావు డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు, సిఆర్పి గిరి పాల్గొన్నారు.



## పంపిణీకి వరి విత్తనాలు సిద్ధం.



**టెక్కలి, పెన్ పవర్ మే 27 :** కోటబొమ్మాలి మండల పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో ఈ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రాయితీపై వరి విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి ఎస్. గోవిందరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేజీకి రూ 10 రాయితీ పై 30 కేజీలు బస్తా 300 రూపాయలకి రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎం.టి.యు 1061(ఇంద్ర. ఎం టి యు), 7029(స్వర్ణ) ఎం టి యు 1318, ఎం. టి. యు 12 24, బి పి టి 5204. ఎం టి యు 1121 రకాల విత్తనాలు 930 క్వింటాళ్లు 20 రైతు సేవా కేంద్రాల్లో నిల్వలు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## 13 వ వార్డులో ఘనంగా మహానాడు



**విశాఖ తూర్పు,పెన్ పవర్,మే 27:** దేశ ప్రధాని ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయ ఆదేశాల మేరకు,మహానాడు కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు రద్దుచేసి రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఈరోజు జరగబోయే మహానాడు కార్యక్రమం 1865 క్లస్టర్స్ లలో జరుపుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పర్యవేక్షణలో మహానాడు కార్యక్రమం ఇన్చార్జి కరణం శివరామకృష్ణ.పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మహానాడు కార్యక్రమంలో ప్రార్థించారు. 13వ వార్డు ఆఖరి బస్ స్టాప్ కమ్యూనిటీ భవన్ లో నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి13వ వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు,మాజీ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, విశాఖ పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి పాత్రకండ ధర్మారావు.ఆధ్వర్యంలో మహానాడు నిర్వహించారు. ఎల్ఈడి స్క్రీన్లు ద్వారా లైవ్ టెలికాస్ట్ వక్తల ప్రసంగాలు మహానాడు కార్యక్రమంలో విచ్చేసిన నాయకులు కార్యకర్తలు వీక్షించారు. వార్డు మొత్తం మహానాడు జరిగే ప్రాంగణం మొత్తం పసుపు మయంగా మారి వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా కార్యక్రమాలలో పాల్గొని వీక్షించారు.

# విశాఖ పశ్చిమలో ఘనంగా 'మహానాడు--2026'

- డిజిటల్ వేదికలపై టీడీపీ శ్రేణుల సందడి
- ఎన్టీఆర్‌కు నివాళులు.. పార్టీ జెండా ఆవిష్కరణ
- 12 క్లస్టర్లలో ప్రత్యక్ష ప్రసారాలతో వినూత్న నిర్వహణ



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మే 27 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన 'మహానాడు--2026' వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గోపాలపట్నంలోని నియోజకవర్గ ప్రధాన కార్యాలయాన్ని కేంద్రంగా చేసుకుని నిర్వహించిన ఈ కార్యక్రమాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై మహానాడుకు విశేష స్పందన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, యువనేత పెథకం శెట్టి మౌర్యసింహ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈసారి మహానాడును సాంకేతికతతో అనుసంధానిస్తూ విశాఖ పశ్చిమలో వినూత్నంగా నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గోపాలపట్నంలోని ప్రధాన కార్యాలయంతో పాటు నియోజకవర్గంలోని 12 క్లస్టర్ల పరిధిలో ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేసి 'వర్చువల్ మహానాడు'ను ఏకకాలంలో ప్రారంభించారు.
మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని భారీ ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఆయా క్లస్టర్లలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు, తెలుగు యువత సభ్యులు, అభిమానులు కలిసి మహానాడు ప్రసారాన్ని వీక్షిస్తూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రధాన కార్యాలయంలో గణబాబు, మౌర్య సింహలు పార్టీ శ్రేణులతో కలిసి లైవ్ స్క్రీనింగ్‌ను వీక్షించారు. అనంతరం గణబాబు వివిధ క్లస్టర్ వేదికలను సందర్శించి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సూచించిన డిజిటల్ విధానాలను అమలు చేస్తూ, ఇంధన పొదుపు మరియు సమయ నిర్వహణకు ప్రాధాన్యం ఇచ్చి క్లస్టర్ స్థాయిలో మహానాడు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి కార్యకర్త తన ప్రాంతంలోనే మహానాడులో భాగస్వామి కావడం ద్వారా పార్టీకి మరింత బలమైన అనుబంధం ఏర్పడిందన్నారు.
నియోజకవర్గంలోని వివిధ వార్డుల నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొని మహానాడు వేడుకలను విజయవంతం చేశారు.

## డీజిల్, పెట్రోల్ ధరల పెంపు ఉపసంహరించాలి

- యం. సోమేష్ కుమార్ డిమాండ్



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్,మే 27:**దేశంలో డీజిల్, పెట్రోల్ ధరలను వరుసగా పెంచడం వల్ల సామాన్య ప్రజలు, రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని ఆల్ ఇండియా ఆదివాసి స్వయం పాలన సాధన సమితి ( ఏఐఏఎస్ఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రింతాడ మాజీ ఉప సర్పంచ్ యం. సోమేష్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. పెంచిన ఇంధన ధరలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఇంధన ధరల పెరుగుదల ప్రభావం రవాణా రంగంపై పడటమే కాకుండా నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరగడానికి దారితీస్తోందన్నారు. ఇప్పటికే పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులతో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న సమయంలో ఇంధన ధరల పెంపు మరింత భారంగా మారిందని పేర్కొన్నారు.దేశంలో అధిక శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, రైతులు వ్యవసాయ పనులకు వినియోగించే డీజిల్ ధరలు పెరగడంతో సాగు ఖర్చులు అమాంతం పెరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే ప్రకృతి వైపరీత్యాలు, పెట్టుబడి ఖర్చులు, మార్కెట్ సమస్యలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా ఇంధన ధరల పెంపు వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెడుతోందన్నారు. ఉద్యోగులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు తమ దైనందిన ప్రయాణాలకు అధిక ఖర్చులు భరించాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ప్రజల ఆదాయాలు పెరగని పరిస్థితుల్లో ఇంధన ధరలను పెంచడం వల్ల జీవన ప్రమాణాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఇంధనాలపై విధిస్తున్న అధిక పన్నులను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని, రైతుల ప్రయోజనాలు మరియు దేశ ఆర్థిక స్థిరత్వాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని యం. సోమేష్ కుమార్ డిమాండ్ చేశారు.

## పార్టీకి వెన్నుముక కార్యకర్తలే

మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు



**డుంబ్రిగుడ, పెన్ పవర్ మే 27:**–తెదేపాకు కార్యకర్తలు వెన్నుముక నిలుస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ, నియోజకవర్గ పరిశీలకుడు బుద్ధ నాగదీశ్వరావు అన్నారు. మండల కేంద్రంలోని కిడారి భవన్లో మహానాడు డిజిటల్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఆనందరావు పర్యవేక్షణలో మహానాడు వేదికను నిర్వహించారు. పేద ప్రజల ఆకాంక్షాల నెరవేరితకు స్థాపించిన తెదేపానికి ఎన్టీఆర్ బీజం వేశారని, విభజిత రాష్ట్రానికి ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికి అమరావతి రాజధానితో దీక్షపరుడిగా నిలిచిన ఏకైక వ్యక్తిగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చిరస్థాయిలో నిలిచిపోయారన్నారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికే పాటుపడుతూ అభివృద్ధి, సంక్షేమంతోపాటు కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు మాట్లాడారు. గిరిజన ప్రాంత అభివృద్ధి తెదేపాతోనే సాధ్యపడుతుందన్నారు. కార్యకర్తలు భరోసాగా నిలిచే పార్టీ తెదేపాయేనని ఆయన అన్నారు. అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి చినగెన్ను, ఎస్టీసెల్ అరకు నియోజకవర్గ అధ్యక్షుడు కొములునాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు సుబ్బారావు, టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి, మండల కార్యదర్శి రవి, తెదేపా అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.ం

## విశాఖ వెస్ట్‌లో 12 క్లస్టర్ కార్యాలయాలు ప్రారంభించిన ఎమ్మెల్యే గణబాబు



**పాడేరు,పెన్ పవర్, మే 27:**2026 మహానాడు తొలి రోజున విశాఖపట్నం వెస్ట్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు అబ్జర్వర్‌గా పాల్గొన్నారు.
ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా వెస్ట్ నియోజకవర్గంలోని 12 క్లస్టర్ కార్యాలయాలను అత్యంత వైభవంగా ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, క్లస్టర్ ఇంచార్జెలు, బూత్ కమిటీ సభ్యులు, వార్డు మెంబర్లు, టీడీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పసుపు పండుగకు పోటెత్తిన తెలుగు తమ్ముళ్లు

–కార్యకర్తల్లో జోష్ నింపిన హైబ్రిడ్ మహానాడు



**గాజువాక: పెన్ పవర్,మే27:**గాజువాక నియోజకవర్గ పరిధిలో హైబ్రిడ్ తరహాలో నిర్వహించిన మహానాడు తొలిరోజు కార్యక్రమం క్యాడర్ లో జోష్ నింపింది.పాత గాజువాక పార్టీ కార్యాలయం వద్ద 73 వ వార్డు క్లస్టర్ ఇంచార్జి బలగా బాలు నాయుడు ఆధ్వర్యంలో 71,72,73,78 వార్డులకు సంబంధించి మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథిగా నియోజకవర్గ సమన్వయకర్త,ఏపీ పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాసరావు హాజరై తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఆ తర్వాత పార్టీ వ్యవస్థాపకులు,మహానేత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ చరిత్రలో ఈసారి మహానాడు సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది అన్నారు.తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర దేశాల్లో కూడా జరిగిన ఈ మహానాడు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ లో చోటు సంపాదించుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఐదేళ్ళ వైకాపా పాలనలో రాష్ట్రం అన్నింటా వెనకబడిందని,విధ్వంశం,హత్యా రాజకీయాలే లక్ష్యంగా నాటి వైకాపా నేతలు పాలన సాగించారని విమర్శించారు.2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఆదరించారని,అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని పరుగులు పెట్టించిందని అన్నారు.ఈసారి మహానాడును నెల్లూరులో అట్టహాసంగా నిర్వహిశీచాల్సి ఉన్నా ప్రధాని నరేంద్ర మోదీ సూచన మేరకు మహానాడు హైబ్రిడ్ నిర్వహిస్తున్నామన్నారు.రెండు రోజుల ఈ పసుపు పండుగ ప్రతి కార్యకర్తలోను జోష్ నింపిందన్నారు.రెండు రోజుల కార్యక్రమాల్లో భాగంగా 28 న తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ జయంతి వేడుకలనునిర్వహిస్తున్నామన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా 12 క్లస్టర్ లలో వేడుకలు జరుగుతున్నాయని ప్రతి కార్యకర్తలో భరోసాన్ని ఇచ్చేశీదుకు మహానాడు గొప్ప వేదికగా నిలుస్తుందని అన్నారు.కార్యక్రమంలో 73 వ వార్డు అధ్యక్షుడు సింగూరు అనంత్,72 వ వార్డు అధ్యక్షుడు అక్కిన లక్ష్మణరావు,మాజీ కార్పొరేటర్ రాజాన రామారావు,71 వ వార్డు అధ్యక్షుడు బొడ్డేడ నాయుడు,78 వ వార్డు ఇంచార్జి కోగంటి దీప్తి, కొల్లి నాగేశ్వరరావు,కనీస వేతనాల అమలు బోర్డు డైరెక్టర్ విల్లా రామ్మోహన్ కుమార్,కనక మహాలక్ష్మి ఆలయ డైరెక్టర్ సాలాపు రామారావు,నగర కార్పొరేషన్ డైరెక్టర్ విజయ్ కుమార్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెన్నెల ఈశ్వరరావు,వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఎస్.మురళి,రామచంద్రరావు,నంబారు దేముడు,కురందాసు కృష్ణ,పప్పు రాజారావు,పప్పు శంకరరావు,నమ్మి సింహాద్రి,కోగంటి లెనిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండగ పర్వదినాన్ని శాంతియుతంగా జరుపుకోవాలి.



సీఐ ఎం వినోద్ బాబు.

**చింతపల్లి పెన్ పవర్ మే 27.** ముస్లిం సోదరులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బక్రీద్ పండుగ పర్వదినాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని చింతపల్లి సిఐఎం వినోద్ బాబు అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో ముస్లిం పెద్దలతో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు ఎంతో పవిత్రమైన బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. పండుగను నిర్వహించే నిర్వాహకులు పెద్దలు తమకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ముస్లిం సహోదరులకు ఆయన బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సహోదరులు అందరూ పండుగను ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా శాంతియుతంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి వీరబాబు, ముస్లిం సహోదరులు పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా రాసాలమ్మ కాలనీలో మహానాడు



–కార్యకర్తలకు మహిళలకు పెద్దపీట వేస్తున్న తెదేపా పార్టీ

**కూర్మాన పాలెం: పెన్ పవర్,మే27:**పారిశ్రామిక ప్రాంతం గాజువాక రాసాలమ్మ కాలనీలో మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 86, 88వ వార్డులకు చెందిన క్లస్టర్2 ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మాట్లాడుతూ.తెలుగు దేశం పార్టీకి 44 ఏళ్లగా కార్యకర్తలే ఊపిరిగా కొనసాగుతున్నరన్నారు..తెదేపా లో క్రమ శిక్షణ అంకితభావానికి, నీతి నిజాయతీకి మారుపేరుగా టీడీపీ కార్యకర్తలు వ్యవహరిస్తారన్నారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడుతున్నారని తెలిపారు.అన్న ఎన్టీఆర్ సామాన్య కార్యకర్తలను ఎలా గుర్తించి గౌరవించారో నేడు చంద్రబాబు నాయుడు కార్యకర్తలకు అలాగే విలువ ఇస్తున్నారని తెలిపారు. గాజువాక నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ వేగుంట శ్రీనివాస్, గొలగాని సన్యాసిరావు, 86వ వార్డు అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ, క్లస్టర్ 2 నాయకులు జగదీష్, రమేష్,సుబ్బయ్య, గణపతి, సుబ్బయ్య, నాగార్జున, వెంకటేష్, గోవింద్ ప్రధాన్,లక్ష్మణరావు,అప్పలస్వామి,బుజ్జమ్మ, రాధ, బుజ్జమ్మ, రాధా,సత్య, పావని, సుబ్బలక్ష్మి,లక్ష్మి, బేబీ కుమారి, సింహాద్రి, లోవరాజు రమణారావు,కోసిరెడ్డి వెంకట్రావు, మడిశా రమణ, కోన వెంకట్రావు, గంగరాజు, కుంచరావు, అశోక్, ఉరికూటి అప్పారావు, వియ్యపు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ హాజరుకు తప్పని తిప్పలు



**డుంబ్రిగుడ పెన్ పవర్ మే 27:** మారుమూల గిరిజన గ్రామాల్లో ఉపాధిహామీ పనుల్లో ముఖ హాజరుకు శ్రామికులకు ఇబ్బందులు తప్పడం లేదు. కొల్లాపుట్టు పంచాయతీ పరిధి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనుల్లో పని ప్రదేశాల్లో ముఖ హాజరుకు శ్రామికులు ఉదయం అయిదు నుంచి సాయంత్రం వరకు నిరీక్షిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. బీఎస్ఎన్ఎల్ టవర్లు ఉన్నప్పటికి సెల్ సంకేతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఉపాధిహామీ శ్రామికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూలి పనికి ఆధారపడిన సకాలంలో ముఖ హాజరు నమోదు కాకపోవడంతో పనిని కోల్పోవాల్సి ఉంటుందని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాత పద్ధతిని కొనసాగించి ఉపాధి పనులు కల్పించేలా అధికారులు చర్యలు చేపట్టాలని శ్రామికులు కోరుతున్నారు.


## ఘనంగా 87వ వార్డ్ లో మహానాడు వేడుకలు



**కూర్మాన పాలెం: పెన్ పవర్,మే27:**పొదుపు చర్యల్లో భాగంగా హైబ్రిడ్ మహానాడు గాజువాక నియోజకవర్గం 87వ వార్డు గవరవీధి సి డబ్ల్యూ సి లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం జగన్ పాల్గొన్నారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ దివంగత నేత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. అనంతరం
కార్యకర్తలతో కలిసి ఏర్పాటు చేసిన డిజిటల్ స్క్రీన్ పై లైవ్ లో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యకర్తలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సాగి విజయరామరాజు, సెక్రెటరీ బొట్ట ప్రకాష్, క్లస్టర్ ఇంచార్జ్ సూరిశెట్టి పెంటారావు, బెల్లంకొండ రాజన్ రాజు, డివి అప్పారావు, వాగ్రే రాంబాబు,కళ్లేపల్లి శ్రీనివాసవర్మ, ప్రగడ దానయ్య, పావాడ రమణమూర్తి, ద్రోణాద్రి అప్పలనాయుడు, కణితి ఈశ్వరరావు, డీవీ సూరిబాబు, ఆదినారాయణ, జాన్ రమేష్, నాగేశ్వరరావు, సూరిబాబు, సింహాద్రి,పాల్, పద్మ, గండిమన కనకరాజు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాతవరం లో ఘనంగా టిడిపి మహానాడు....

- రాజకీయ స్వభావాన్నే మార్చేసిన మహానుభావులు స్వర్గీయ నందమూరి తారక రామారావు...
- తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన నాయకులు నందమూరి తారకరామారావు...
- తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ....




**నాతవరం,పెన్ పవర్ (మే27):** ఒక రాజకీయ స్వభావాన్ని మార్చేసిన మహానుభావులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన నాతవరంలో గల సింగంపల్లి ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ,తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ ఆధ్వర్యంలో మహానాడు 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 27,28 తేదీల్లో రెండు రోజులు పాటు హైబ్రిడ్ విధానంలో మహానాడు - 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నమని అన్నారు.మండలం మొత్తం మూడు క్లస్టర్ కు సంబంధించి ఈ వేడుకలకు నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగిందని అన్నారు.మహానాడు అన్నది తెలుగు ప్రజలకు ఒక పండగ లాంటిదని,తెలుగు ప్రజల ఆత్మగౌరవ నిలబెట్టిన నాయకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని,ఒక రాజకీయ స్వభావాన్ని మార్చేసిన ఏకైక నాయకులు రామారావు అని, ప్రాంతీయ పార్టీ అయినప్పటికీ జాతీయ దృక్పథంతో, జాతీయస్థాయిలో గొప్ప సంస్కరణలకు ఆజ్యుడు నందమూరి తారక రామారావు అని అన్నారు.సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అనే కొత్త నానుడితో, కొత్త నినాదంతో ఏర్పాటు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని,ఎక్కువ సంఖ్యలో కార్యకర్తలు ఉండడమే కాకుండా నిబద్ధత కలిగిన కార్యకర్తలు ఉండడం,పార్టీ ఏది ఆదేశిస్తే ఆ కార్యక్రమాన్ని కింద స్థాయి వరకు తీసుకువెళ్లే కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లు పారుపల్లి కొండబాబు, నేతల విజయ్ కుమార్,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడియ్య, గన్నవరం పిఎసిఎస్ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేవుడు, నాతవరం పిఎసిఎస్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం, పీకే గూడెం పిఎసిఎస్ అధ్యక్షులు నాని బాబు, సెంట్రల్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కూంద్రపు అప్పలనాయుడు,మాజీ ఎంపీటీసీ బంగారు సూరిబాబు,మండల తెలుగు యువత అధ్యక్షులు పోలుపర్తి సాయి, మండల మహిళా అధ్యక్షురాలు ఇనప సప్పుల సత్యవతి,ఇటంశెట్టి సీతారాం, అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఘనంగా ప్రారంభమైన మహానాడు - 2026



మహిళలకు పెద్దపీట వేస్తున్న తెలుగుదేశం పార్టీ

**గాజువాక : పెన్ పవర్,మే27:**మహా విశాఖ నగరపాలక సంస్థ75వ వార్డు క్లస్టర్ పరిధిలో జివియంసికళ్యాణ మండపంలో మహానాడు 2026 ఘనంగా 75 వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి సభాఅధ్యక్షుడు , క్లస్టర్ 6 ఇంచార్జి ఉరుకూటి అప్పలరాజు, ముఖ్య అతిథిలుగా 75వ వార్డు మాజీ కార్పొరేటర్ పులి లక్ష్మీబాయిరమణా రెడ్డి , విశాఖ జిల్లా తెలుగుయువత ప్రధానకార్యదర్శి, , ఎపిజి అండ్ బిసి డైరెక్టర్ మొల్లి పెంటిరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వార్డు అధ్యక్ష, ప్రధానకార్యదర్శిలు నమ్మి అప్పారావు, ములకలపల్లి పెంటయ్య, నాయకులకు కార్యకర్తలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ పరిశీలకులు సగర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గుర్రం నూకరాజు , 75వ వార్డు నాయకులు, గోక్యాడ ముత్యాలు, వంగలపూడి అప్పలరాజు, మొల్లి రమణ బాబు, నంబరు పైడయ్య, పెద్దడా సోమినాయుడు, ఊరుకూటి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్ళు, అండిబోయిన నూకరాజు, అండిబోయిన రాము నాయుడు, కణితి సన్యాసమ్మ, పెద్దడా సరోజిని, నంబరు సింహాద్రి, నంబారు కనకరాజు, ముదిర్తి సాంబ, సిముసిరి శ్రీను, టీకేటి పెంటయ్య, టీకేటి అప్పారావు, టేకటి అప్పలరాజు, కడవల రమణ, సీరపు వెంకటరావు, నమ్మి పుష్పలత, కాకినాడ రాజు, దొమ్మేటి సోమినాయుడు, దొమ్మేటి కనకరాజు, నమ్మి రాము, మొల్లి శ్రీను, మొల్లి సోమునాయుడు, సాలీనా ఈశ్వరరావు, నక్కా గంగరాజు, మొల్లి సన్నీ, మొల్లి రమణ, మొల్లి అప్పలనాయుడు, బస అప్పలరెడ్డి, యలమంచిలి అప్పలనాయుడు, ఉరుకుటి వెంకట్రావు, కిలాడ అప్పన్న, పెద్ద సంఖ్యలో మహిళలు కార్యకర్తలు, తదితరలు పాల్గొన్నారు.

## ఘనంగా మహానాడు వేడుకలు



**కూర్మన్నపాలెం పెన్ పవర్,మే27:**ప్రతి ఏట ఒక పండగలాగా తెలుగుదేశం పార్టీ జరుపుకునే మహానాడు కార్యక్రమం జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ,గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 85వ వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో 85వ వార్డు, 79 వ వార్డు క్లస్టర్ -1 క్లస్టర్ వారీగా హైబ్రిడ్ మహానాడు నేషనల్ హైవే పక్కన నేహా ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి ఎన్టీఆర్ కి నివాళులు అర్పించి డిజిటల్ ఎల్ఈడి స్క్రీన్ ద్వారా మహానాడు కార్యక్రమాన్ని వీక్షించి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు చాలా ఆనందంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి జోనల్ కోఆర్డినేటర్ గా గంధం శ్రీనివాసరావు , కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ,పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కరణం సత్యారావు మాజీ కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ , క్లస్టర్ -1 ఇన్చార్జ్ కర్రి అప్పలరాజు, 79 వ వార్డు అధ్యక్షుడు కరణం జగదీష్, డొక్కా రమేష్ , గంతకోరు అప్పారావు, బలిరెడ్డి సత్యనారాయణ , కొర్రాయి నాగార్జున , కో క్లస్టర్ గల్లా రుద్ర కుమార్, విందుల రాజు,మాడిస వెంకట్రావు, దంతలూరి సుబ్బరాజు, గల్ల రాజు, కడవల రమణ, మెల్లి కోటి, ఈగల పోలినాయుడు, అండి బోయిన మంగరాజు, గాజువాక నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి కనక భవాని, ఉపాధ్యక్షురాలు గంతకోరు సత్యవతి, 85వ వార్డు మహిళ అధ్యక్షురాలు గీత అన్నపూర్ణ, 79 వ వార్డు మహిళ అధ్యక్షురాలు గల్లా హనిత, శిరీష , పద్మ,హైమా, స్వాతి, భవాని,సుధ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## జగన్‌ది ముమ్మాటికీ గొడ్డలి పార్టీయే

**రాజధాని లేకుండా రాష్ట్రాన్ని నాశనం చేశారు**

**జగన్‌కు మానసిక స్థితి బాలేదు : మంత్రి వాసంశెట్టి సుభాష్**






**రామచంద్రపురం, పెన్ పవర్,మే 27:** వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని పార్టీ ముమ్మాటికీ గొడ్డలి పార్టీయేనని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. రామచంద్రపురం నియోజకవర్గంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ జగన్ పాలనపై ఘాటు విమర్శలు గుప్పించారు.

"ఒక్క ఛాన్స్" అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, అదే విధంగా మరోసారి అవకాశం రాకుండా ప్రజలే తీర్పు ఇచ్చారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తుంటే, ప్రజల ఆదరణ చూసి జగన్ అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు రాళ్లలో రత్నాలు వెతుకుతారని, జగన్ మాత్రం రాళ్లతో గులకరాళ్ల నాటకాలు ఆడతారని విమర్శించారు. చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టిస్తే, జగన్ ప్రభుత్వం చెత్తపై పన్ను వేసి ప్రజలపై భారం మోపిందని దుయ్యబట్టారు.ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని విధ్వంసం చేసి, ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పనులపై కూడా తమదే క్రెడిట్ అని చెప్పుకోవడం ప్రజలను మభ్యపెట్టడమేనన్నారు. జగన్ పాలనలో రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు దూరమయ్యాయని, యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయని ఆరోపించారు.

సీఎం చంద్రబాబు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తుంటే, జగన్ మాత్రం పెట్టుబడిదారులను భయపెట్టి తరిమేశారని అన్నారు. అమరావతిని గ్రాఫిక్స్ అంటూ అవమానించిన వారే ఇప్పుడు కొత్త పేర్లతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని విమర్శించారు.రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనని, జే-బ్రాండ్ మద్యం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసిన ఘనత కూడా వైసీపీదేనని విమర్శించారు. జగన్ పాలనలో అభివృద్ధి కనిపించలేదని, కానీ ప్రచారం మాత్రం విపరీతంగా కనిపించిందన్నారు. రాళ్ల నుంచి ప్రభుత్వ పథకాల వరకు ఎక్కడ చూసినా తన బొమ్మలే పెట్టించుకున్న నాయకుడు జగన్ అని ఎద్దేవా చేశారు.వైసీపీ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా దౌర్జన్యాలు, హత్యా రాజకీయాలు పెరిగాయని, ప్రజాస్వామ్య విలువలు పూర్తిగా దెబ్బతిన్నాయని మంత్రి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ మాత్రం అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సంకల్పానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, పెట్టుబడులు,పరిశ్రమలు, మౌలిక వసతులు, యువత ఉపాధి, రైతు సంక్షేమం వంటి రంగాల్లో ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజలు ఇప్పటికే వైసీపీ విధ్వంసకర పాలనను తిరస్కరించారని, ఇకపై అబద్ధపు ప్రచారాలను నమ్మబోరని మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు.

## గాలి వర్షానికి చెట్లు నేలకూలి.. ఇళ్ల రేకులు ఎగిరిపడి ప్రజల ఆవేదన



**సీలేరు, పెన్ పవర్, మే 27:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దారకొండ గ్రామంలో మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో వీచిన భారీ గాలి వర్షం తీవ్ర నష్టం కలిగించింది. భయంకర శబ్దాలతో అత్యంత వేగంగా వీచిన గాలులకు గ్రామ ప్రజలు భయాందోళనకు గురై ఇళ్లలోపలే బిక్కుబిక్కుమంటూ గడిపారు.భారీ గాలుల ప్రభావంతో పలుచోట్ల చెట్లు నేలకూలి రహదారులకు అడ్డంగా పడిపోయాయి. కొన్ని వ్యాపార దుకాణాలపై చెట్లు పడడంతో దుకాణాలు ధ్వంసమయ్యాయి. తోఅనగరం, చెక్కలమద్ది గ్రామాల్లో గాలి దూకుడుకు ఇళ్లపై ఉన్న రేకులు ఎగిరిపోవడంతో పాటు ధాన్యం నిల్వలు తడిసిపోయాయి.కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు వంగిపోవడంతో పాటు విద్యుత్ తీగలు తెగిపడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ అకాల వర్షం కారణంగా నష్టపోయిన తమ ఇళ్లను మరమ్మతు చేసుకునే ఆర్థిక స్థోమత తమకు లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి తమను ఆదుకోవాలని బాధితులు కిల్లో రామారావు, కిల్లో రాము, పాంగి టోకుదోర్, కిల్లో దెబో, నడిగోట్ల సుధాకర్, కొర్ర రాము తదితరులు కోరుతున్నారు.

## వైభవంగా మహానాడు వేడుకలు

**కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలమని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి**



**జి.మాడుగుల పెన్ పవర్ జూలై (27)** గ్రామంలో బుధవారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ "మహానాడు" తొలి రోజు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మంతల కొండలరావు ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎల్ఈడి స్క్రీన్ ద్వారా మహానాడు వర్చువల్ కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే వెన్నెముక అని పేర్కొన్నారు. గ్రామస్థాయి సమస్యలను తీర్మానాల రూపంలో రాష్ట్ర నాయకత్వానికి పంపించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నియోజకవర్గం అబ్జర్వర్ కొణతాల నాగరత్నం, మాజీ ఎంపిపి బొర్రా విజయరాణి జి.మాడుగుల మండల పరిషత్ అధ్యక్షులు లొంబోరి అప్పలరాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఉపాధ్యక్షుడు సోమెల చిట్టిబాబు, జి.మాడుగుల పిఎసిఎస్ డైరెక్టర్ కిముదు కళ్యాణం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పర్సన్ గబ్బాడి శాంతి కుమారి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్. నాగబ్బాయి, పి.బీమ్ బాబు, పిన్నయ్య, క్లస్టర్ ఇన్ ఛార్జ్ చిరంజీవి నాయుడు, కె. భీమ్ బాబు,శ్రీను, బాలయ్య దొర, నారాయణరాజు, సర్పంచ్ కృష్ణమూర్తి, ఎం.లక్ష్మణ్ రావు,సింహాచలం,నితిన్,సిసింద్రీ,చిన్న ,అలాగే పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి


జగ్గంపేట సిఐ తిరుపతిరావు



**జగ్గంపేట, పెన్ పవర్, మే 27:** వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని జగ్గంపేట సీఐ బి.తిరుపతిరావు, ఎస్సై రఘునాధరావు హెచ్చరించారు. బుధవారం జగ్గంపేట నుంచి గుర్రంపాలెం వెళ్లే రహదారిలో వాహన తనిఖీ నిర్వహించారు. త్రిబుల్ డ్రైవింగ్, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపే పలువురికి జరిమానాలు వేశారు. వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని, త్రిబుల్ డ్రైవింగ్ చేసి ప్రమాదాలకు గురికావద్దన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరూ హెల్మెట్లు ధరించాలని వారికి సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపకూడదన్నారు. ఏఎస్ఐ శేఖర్, సిబ్బంది ఉన్నారు.

## క్లస్టర్-7 ఇంచార్జి వెన్నా శివ ఆధ్వర్యంలో ఘనంగా డిజిటల్ మహానాడు ప్రత్యక్ష ప్రసారం

- ప్రచారాన్ని తిలకించిన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, నియోజకవర్గ పరిశీలకురాలు విజయలక్ష్మి



**శంఖవరం పెన్ పవర్ మే 27:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డిజిటల్ మహానాడు కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు డిజిటల్ మహానాడు వర్చువల్ క్లస్టర్ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. 7వ క్లస్టర్ ఇంచార్జ్,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ ఆధ్వర్యంలో అన్నవరం కేకే ఫంక్షన్ హాల్ నందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్లపై డిజిటల్ మహానాడును వర్చువల్ గా వీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ,నియోజకవర్గ పరిశీలకురాలు పి విజయలక్ష్మి హాజరై టిడిపి శ్రేణులతో కలిసి ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు. అలాగే కార్యక్రమానికి శంఖవరం క్లస్టర్ నుంచి నుంచి బూత్ కన్వీనర్లు కో,కన్వీనర్లు,భారీగా కార్యకర్తలు,నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ తమ నాయకుడు సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఇంధన పొదుపు లక్ష్యంగా డిజిటల్ మహానాడు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలుగువాడు ఆత్మగౌరవం చాటిన పార్టీ తెలుగుదేశమేనని,పేదవానికి కూడు,గూడు,గుడ్డ నినాదంతో పార్టీ స్థాపించిన అతి తక్కువ కాలంలోనే అధికారం చేపట్టిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాబు కృష్ణమూర్తి, సాదనాల లక్ష్మీ బాబు,కంచిబోయిన శ్రీను,కేళంగి జన,రౌతు శివ,గాబు శివ,జ్యోతుల శివ,కొయ్యా రమణ తదితరులు పాల్గొన్నారు

## జగ్గంపేటలో డిజిటల్ మహానాడు



**జగ్గంపేట, పెన్ పవర్, మే 27:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు-2026 కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వగృహంలో డిజిటల్ మహానాడు అత్యంత వైభవంగా నిర్వహించబడింది. క్లస్టర్ 8 ఇన్చార్జి బస్వా చిన్నబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి మణిమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్లపై డిజిటల్ మహానాడును వర్చువల్ గా వీక్షించారు. అనంతరం జగ్గంపేట క్షత్రియ పరిషత్ లో నిర్వహించిన జగ్గంపేట క్లస్టర్ ఇన్చార్జి దేవరపల్లి మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ మహానాడు లోను ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ఇంధన పొదుపు లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 1883 క్లస్టర్లలో డిజిటల్ మహానాడు నిర్వహిస్తున్నామని తెలిపారు. జగ్గంపేట నియోజకవర్గంలోనే 12 క్లస్టర్లలో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని పేర్కొన్నారు. వాహనాల రాకపోకలు తగ్గినప్పటికీ కార్యకర్తల్లో ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదని, డిజిటల్ విధానం ద్వారా ఇంధనంతో పాటు సమయం, వ్యయం కూడా ఆదా అవుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డిజిటల్ హంగులతో ఘనంగా ప్రారంభమైన టిడిపి మహానాడు





- టీడీపీ జెండాలతో కళకళలాడిన పెద్దపల్ల, చెముడులంక

**ఆలమూరు, పెన్ పవర్,మే 27;** ఆలమూరు మండలంలో టీడీపీ మహానాడు వేడుకలు పండుగ వాతావరణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈసారి మహానాడును సరికొత్త సాంకేతికతతో నిర్వహించడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం మరింత పెరిగింది. స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు క్లస్టర్--10 పరిధిలో పెద్దపల్లలోని ఎస్‌బీపీ కే సత్యనారాయణరావు కళ్యాణ మండపం వద్ద, క్లస్టర్--9 పరిధిలో చెముడులంక శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపం వద్ద మహానాడు కార్యక్రమాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. చెముడులంకలో ఎమ్మెల్యే తనయుడు బండారు సంజీవ్ పాల్గొని తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి డిజిటల్ స్క్రీన్‌ల ద్వారా మహానాడు కార్యక్రమాలను ప్రారంభించారు. అలాగే పెద్దపల్లలో టీడీపీ మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తెలుగుదేశం పార్టీ జెండాలు రెపరెపలాడుతుండగా పార్టీ శ్రేణుల నినాదాలతో పరిసర ప్రాంతాలు మారుమోగాయి. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం డిజిటల్ స్క్రీన్‌ల ద్వారా మహానాడు కార్యక్రమాలు, చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని కార్యకర్తలు ఆసక్తిగా వీక్షించారు. మహానాడు కార్యక్రమాలకు హాజరైన కార్యకర్తలకు మధ్యాహ్న భోజనం, సాయంత్రం అల్పాహారం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. మహానాడు వేడుకలతో పెద్దపల్ల, చెముడులంక గ్రామాలు పసుపుమయంగా మారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహానాడు కార్యక్రమాల నిర్వహణలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు కీలక పాత్ర పోషిస్తున్నారు. క్లస్టర్--9 ఇన్‌చార్జ్‌లు నాగిరెడ్డి వెంకటరత్నం, మెర్ల గోపాలస్వామి, క్లస్టర్--10 ఇన్‌చార్జ్‌లు సలాది నాగేశ్వరరావు, వంటిపల్లి సతీష్ సమన్వయంతో కార్యక్రమాలు సజావుగా కొనసాగుతున్నాయి. అలాగే టీడీపీ మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు ఎప్పటికప్పుడు పెద్దపల్ల, చెముడులంక క్లస్టర్లలో జరుగుతున్న మహానాడు ఏర్పాట్లు, కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షిస్తూ పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తున్నారు.



## కిశోర్ వికాస్ సమ్మర్ క్లాసులతో బాలికల్లో చైతన్యం

కొత్తపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




**ఆత్రేయపురం పెన్ పవర్ మే 27:** మండలంలో మెర్లపాలెం సచివాలయం పరిధిలోని కొత్తపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కిశోర్ వికాస్ సమ్మర్ క్లాసులు బుధ వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి ఎ. గజలక్ష్మి ఆదేశాల తో సెక్టార్ సూపర్‌వైజర్ అరుంధతి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సమ్మర్ క్లాసుల ప్రధాన ఉద్దేశ్యం బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, వ్యక్తిత్వ వికాసం సాధించేందుకు మార్గనిర్దేశం చేయడం అని నిర్వాహకులు తెలిపారు. బాల్య వివాహాల నివారణ, పోషకాహారం అవసరం, వ్యక్తిగత పరిశుభ్రత, విద్య ప్రాముఖ్యత వంటి అంశాలపై బాలికలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. అలాగే బాలికలు సమాజంలో ధైర్యంగా ముందుకు సాగాలని, ఉన్నత విద్యను అభ్యసించి తమ లక్ష్యాలను సాధించాలని కార్యక్రమంలో ప్రసంగించిన అధికారులు సూచించారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా ఈ తరగతులు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీఓ ప్రతినిధి నాగేశ్వరరావు, అంగన్‌వాడీ సిబ్బంది, జీఎంఎస్‌కే సభ్యులు, ఏఎన్‌ఎం సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో బాలికలు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. చివరగా పాల్గొన్న బాలికలకు పలు సూచనలు చేసి కార్యక్రమాన్ని ముగించారు.

## మార్గమధ్యంలో 108 లో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం..



**అడ్డతీగల, పెన్ పవర్, మే 27:** అడ్డతీగల మండలం డి.పోలవరం గ్రామం లో పంగి.పేరమ్మ అనే మహిళకు పురిటినొప్పులు విపరీతం గా రావటం తో ఆశావర్కర్ కొలికేల. విజయ 108 కాల్ చెయ్యగా, హుటాహుటిన చేరుకున్న 108 వాహనం బయలుదేరి వెళ్ళగా, పేటెంట్ 108 వాహనంలో రావడానికి నిరాకరింరు. అని 108 సిబ్బంది తెలిపారు. పేషెంట్ మొండికేసినప్పటికీ 108 సిబ్బంది పేషెంట్ ను వారి కుటుంబ సభ్యులను నచ్చజెప్పి 108 వాహనంలో ఎక్కించుకొని బయలుదేరారు, తీసుకొని వచ్చే మార్గం మధ్యశీ లో గర్భిణీకి నొప్పులు ఎక్కువ అవ్వడం తో మార్గం మధ్యలోనే ఈ ఎం టి అన్నిక. లక్ష్మీ ఆశా వర్కర్ మరియు పైలెట్ చందు సహాయం తో సుఖ ప్రసాదం చెయ్యడం జరిగింది అని 108 సిబ్బంది తెలిపారు. తల్లి ఆడ శిశువు కి జన్మ నించింది తల్లి బిడ్డ క్షేమం గా ఉండటం తో దగ్గరలో ఉన్న అడ్డతీగల సిహెచ్ కి తరలించారు.

## కిర్లంపూడిలో ఘనంగా తెలుగుదేశం డిజిటల్ మహానాడు.

టీడీపీ శ్రేణులతో కళకళలాడిన తోట గోపాలకృష్ణ కళ్యాణమండపం





**కిర్లంపూడి,పెన్ పవర్, మే 27:** మండలంలోని క్లస్టర్ 11 పరిధిలో కుర్ల చిన్నబాబు అధ్యక్షతన నిర్వహించిన టిడిపి డిజిటల్ మహానాడు లైవ్ వీక్షణ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆదేశాల మేరకు కిర్లంపూడి క్లస్టర్--11 ఇంఛార్జ్ కుర్ల చినబాబు ఆధ్వర్యంలో తోట గోపాలకృష్ణ కళ్యాణమండపంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ప్రాంగణం పసుపు మయంగా, పసుపు జెండాలతో, పార్టీ నినాదాలతో సందడిగా మారింది. ఎల్‌ఈడి స్క్రీన్ల ద్వారా మహానాడు కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన టీడీపీ శ్రేణులు పార్టీ అధినేతల ప్రసంగాలకు హర్షధ్వానాలతో స్పందించారు. మహానాడు కార్యక్రమ ఏర్పాట్లను జ్యోతుల నవీన్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మహానాడు ద్వారా పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రజలకు చేరువ అవుతున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డిజిటల్ మహానాడు కార్యక్రమం విజయవంతం కావడంతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. నాయకత్వం ఇచ్చిన దిశానిర్దేశాలతో పార్టీ మరింత బలపడుతుందనే విశ్వాసాన్ని టీడీపీ శ్రేణులు వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి చదరం చంటిబాబు, తూము కుమార్, గుడాల రాంబాబు, కాళ్ళ వెంకటేష్, గౌతు చినబాబు, ఆళ్ల బాబులు, గండే చినకాశీ, గండే చల్లారావు, ఎరికిరెడ్డి బాబ్జి, వేలంక, సింహాద్రిపురం ప్రాంతాల నాయకులు, ఇంటి చెల్లారావు, కాకిలేటి జయబాబు, మద్దాల మణికంఠ స్వామి తదితరులు పాల్గొన్నారు. భూపాలపట్నం క్లస్టర్ 12 పరిధిలో క్లస్టర్ ఇంచార్జ్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంరెడ్డి కాశీబాబు ఆధ్వర్యంలో టిడిపి డిజిటల్ మహానాడు ఘనంగా నిర్వహించారు. బూరుగుపూడి క్లస్టర్ 10 పరిధిలో క్లస్టర్ ఇంచార్జ్ పాఠంశెట్టి మురళీకృష్ణ ఆధ్వర్యంలో డిజిటల్ టిడిపి మహానాడును ఘనంగా నిర్వహించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com